01ATP08_01ATP08.qxd 08-01-2026 PM 11:16 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 09 జనవరి 2026 | పేజీలు : 04

శ్రీ సత్యసాయి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో సర్వం 'శ్రీనివాసుడే'

- విధులకు పంగనామాలు పెడుతున్న అధికారులు

జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం

శ్రీసత్యసాయిజిల్లా, జనవరి 08, ప్రభాతవార్త ప్రతినిధి:

ఇది ఒక జిల్లా కార్యాలయం... ఇందులో జిల్లా అధికారితో పాటు మరో 7 మంది వివిధ హోదాలలో విధులు నిర్వహిస్తుంటారు. ఆ కార్యాలయానికి వెళుతే అటెండర్ అయినటువంటి ఆ శ్రీనివాసులుని దర్శించుకోవాల్సిందే తప్ప మరే అధికారి అందుబాటులో ఉండరు. పరిష్కారానికి నోచుకోని పలు భూమిరిజిస్టర్ సమస్యలను నివృత్తి చేసుకోవడానికి ఆ కార్యాలయానికి ఎంతో మంది వ్యయ ప్రయాసాల కోర్చి సుదూర ప్రాంతాల నుండి వచ్చి వెళుతుంటారు. ఇక్కడ మాత్రం వచ్చేవారి గోడు వినడానికి ఏ ఒక్కరూ లేకపోవడం విచారకరం.

పుట్టపర్తిలోని జిల్లా రిజిస్టర్ కార్యాలయం యొక్క పనితీరు ఇది. ఇక్కడ పని చేసే వారిలో ఇద్దరు మెడికల్ లీవ్‌లోను, ఇద్దరు డిప్యూటేషన్ పైన, మరొకరు హిందూపురం, పుట్టపర్తిల్లో రోజు మార్చి రోజు విధులు నిర్వహించే విధంగాను, ఇక్కడ ఉన్న మరో ఇద్దరు మాత్రం కార్యాలయానికి సకాలంలో విధులకు హాజరు కావాల్సి ఉండగా వారు కూడా హాజరు కాకపోవడం విశేషం. గురువారం 11:30 గంటల సమయంలో ప్రభాతవార్త ప్రతినిధి ఆ కార్యాలయాన్ని సందర్శించగా, ఒక అటెండర్ తప్ప ఏ ఒక్క ఉద్యోగి విధులకు హాజరు కాకపోవడంతో ఆ కార్యాలయంలో అన్ని గదులలో కుర్చీలు ఖాళీగా దర్శనమిచ్చాయి. అటెండర్‌శ్రీనివాసులు మాత్రం కార్యాలయం తలుపులు తీసి ఉంచారు. ఇక్కడ పనిచేస్తున్న జిల్లా రిజిస్టర్ ఈ నెల 01వ తేది నుండి 15వ తేది వరకు సెలవుపై ఉండగా, అనంతపురం జిల్లా రిజిస్టర్ శ్రీనివాసులుకు ఇక్కడి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యాలయంలో పనిచేసే సీనియర్ అసిస్టెంట్ గౌరమ్మ, జూనియర్ అసిస్టెంట్ సురేష్‌లు డిప్యూటేషన్‌పై బుక్కపట్నం సబ్ రిజిస్టర్ అనంతపురంలోనే ఉన్నట్లు అటెండర్ తెలియ జేస్తున్నారు.

సీనియర్ అసిస్టెంట్ సాయిలీల మెడికల్ లీవ్‌పై ఉండగా, టైపిస్ట్ హిమజ్యోతి హిందూపురం సబ్ రిజిస్టర్ కార్యా లయంలోను, పుట్టపర్తి జిల్లా రిజిస్టర్ కార్యాల యంలో రోజుమార్చి రోజు విధులు నిర్వహిస్తుం టుందని అటెండర్ తెలియజేశారు. కానీ ఆమె మాత్రం పూర్తిగా పుట్టపర్తి జిల్లా రిజిస్టర్ కార్యాలయంలోని హాజరు పుస్తకంలో ఈ నెల 7వ తేది వరకు సంతకాలు చేసిన తీరును చూస్తే ఆమె రోజుమార్చిరోజు విధులకు హిందూపురం పుట్టపర్తి కార్యాలయాలకు వస్తున్నదా? లేక ఒకరోజు అన్ని సంతకాలు పెట్టి వెళుతున్నదో ఆ దేవుడికే ఎరుక. అలాగే 7వ తేది వరకే త్రినాథ్, అటెండర్ శ్రీనివాసుల సంతకాలు హాజరు పట్టికలో ఉండగా, సీనియర్ అసిస్టెంట్ సాయిలీల ఎన్నిరోజుల పాటు మెడికల్ లీవ్‌లో ఉన్నదన్న విషయం హాజరు పట్టికలో కనబరచకపోవడంలో ఆంతర్యమేమిటో తెలియడంలేదు. సురేష్‌కుమార్ ఈ నెల్లో రెండు రోజులు హాజరైనట్లు, మనోహర్ నిన్నటి రోజు సైతం హాజరు కానట్లు హాజరు పట్టికలో కనబరిచారు. మరి జూనియర్ అసిస్టెంట్ మనోహర్ గురువారం కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నట్లు తెలుస్తున్నది. సీనియర్ అసిస్టెంట్ త్రినాథ్ అనంతపురంలో నివాసముంటూ గురువారం అనంతపురం జిల్లా రిజిస్టర్ సంతకంకోసమని కార్యాలయానికి రాకపోగా, ఉదయం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సమావేశం ఉందని వెళ్ళినట్లు అటెండర్ శ్రీనివాసులు తెలియజేశారు. ఆ సమయంలో కలెక్టర్ కార్యాలయంలో విచారించగా కలెక్టర్ ధర్మవరం నియోజకవర్గంలో పర్యటిస్తున్నట్లు తెలిసింది. మరి మనోహర్ మాత్రం కలెక్టర్ మీటింగ్ అంటూ విధులకు హాజరు కాకపోవడం చూస్తే ఎవరికివారే యమునా తీరే అన్నట్లు ఈ కార్యాలయం ఉద్యోగులు వ్యవహరిస్తున్నా రనడంలో ఎలాంటి సందేహం లేదు. తమ సమస్యలను విన్నవించుకునేందుకు వచ్చే వారికి తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో తెలియక తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు కార్యాల యంలో పని చేసే ఉద్యోగులపై దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు.

జిల్లా రిజిస్టర్ కార్యాలయంలో ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్న దృశ్యం

తాడిపత్రికి రా.. తేల్చుకుందాం..!

- రాయలసీమ పౌరుషం అంటే చూపిస్తాం..
- గుడ్‌మార్నింగ్ అంటూ షో చేయడం కాదు
- రాయలసీమ ప్రాజెక్టులపై దమ్ముంటే చర్చకు రండి
- ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిపై జెసి ప్రభాకర్‌రెడ్డి ఫైర్

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి

అనంతపురం, జనవరి 8 ప్రభాతవార్త బ్యూరో

రాయలసీమ పౌరుషం గురించి మాట్లాడుతావా..చీము, రక్తం, దమ్ముంటే.. తాడిపత్రికి రావాలని ఏ డిబెట్ కైనా సిద్ధమని ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిపై తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి నిప్పులు కక్కారు. ధర్మవరం మాజీ ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిపై తన దైన శైలిలో జెసి ప్రభాకర్‌రెడ్డి తీవ్ర స్థాయిలో ఆరోపణలు సంధించారు. అనంతపురంలోని లక్ష్మీనగర్‌లోని తన స్వగృహంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జెసి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములపైన మాట్లాడే అర్హత వైసిపి వారికి లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హయాంలోనే సాగునీటి రంగానికి ఎంతో మేలు చేకూరిందని, ఇప్పటికీ తాగునీటి రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాడని ఆయన వెల్లడించారు. నీటి విషయంలో ముఖ్యంగా రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌ప్రాజెక్టు విషయంలో వైసిపి వారు చేస్తున్న ఆరోపణలను ఆయన తీవ్రంగా మండి పడ్డారు. ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డికి నీటి విషయంలో రాజకీయం చేస్తే రైతులే కొడతారని ఆయన ఆక్రోశం వెల్లగక్కారు. ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డికి కార్లు, గుర్రాలు, ఎక్కడ నుంచి వచ్చాయని జెసి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంచోడు కాబట్టే మేము ఏమీ మాట్లాడలేకుండా ఉన్నామని ఆయన వెల్లడించారు. మీరు రఫారఫా అంటుంటే చంద్రబాబు అభివృద్ధి కోసం తిరుగుతున్నారని ఆయన వెల్లడించారు. ఇంకోసారి రాయలసీమ ప్రాజెక్టుల పేరు ఎత్తితే ప్రజలు కొడతారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయలసీమ ప్రాజెక్టులపై దమ్ముంటే చర్చకు రావాలని సవాల్ విసిరారు. చంద్రబాబు ఏం చేశాడో.. జగన్ ఏం చేశాడో.. డిబెట్‌లో తేలుద్దామని జెసి ప్రభాకర్‌రెడ్డి వెల్లడించారు. మా ప్రభుత్వం వస్తే మీ తడాకా చూస్తాంటూ వైసిపి వారు హెచ్చరికలు చేస్తున్నారని రోజా వచ్చి మూడేళ్లు తర్వాత చూస్తా అంటోందని ఆయన గుర్తు చేశారు. మూడేళ్ల తర్వాత కాదు ఇప్పుడే చూసుకుందాం రండి, దమ్ముంటే తాడిపత్రికి రండి మీకు రాయలసీమ పౌరుషం ఉంటే, తాడిపత్రికి రావాలని అనవసరంగా మాట్లాడవద్దని ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిపై జెసి ప్రభాకర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను రాయలసీమ బిడ్డనే నాకు పౌరుషం ఉందని కేతిరెడ్డి కుటుంబానికే పౌరుషం లేదని జెసి వ్యాఖ్యానించారు. మూడేళ్ల తర్వాత మా ప్రభుత్వం వస్తే చూసుకుందాం అంటున్న వైసిపి నాయకులకు ఇదే నా సవాల్ అని దమ్ముంటే ఇప్పుడే రండని జెసి సవాల్ విసిరారు. ఐదేళ్లు ఉప్పు కారం తిన్న తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, ఆయన కొడుకులు ఎక్కడికి వెళ్లారని, ఒక ప్లెక్సీలో ఫోటోలను చూపుతూ ప్రశ్నించారు. ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డికి గుడ్‌మార్నింగ్ అంటూ షోలు చేశారు తప్పా ధర్మవరం అభివృద్ధికి ఏమీ చేయలేదని, ఇప్పటికైనా నీ స్టైల్ మాటలు మానుకోవాలని తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇక్కడ తనిఖీలు, తప్పులు 'మామూలే'

- కొండుపల్లి గనుల్లో తప్పులు కోకొల్లలు
- రూ. కోట్ల ఖనిజం కొల్లగొడుతున్నా తూతూ మంత్రపు చర్యలే

తాడిపత్రి, జనవరి 8, ప్రభాతవార్త

తాడిపత్రి గనులు, భూగర్భ శాఖ పరిధిలోని పెద్దవడుగూరు మండలంలోని కొండుపల్లి గనుల్లో అక్రమాలను అధికారుల చర్యలు ఏ మాత్రం అరికట్టలేక పోతున్నాయి. విజిలెన్స్ తనిఖీల్లో ఇక్కడ రూ. కోట్ల అక్రమాలు జరిగాయని నిర్ధారించి, జరిమానా విధించినా యథేశ్చగా తవ్వకాలు కొనసాగుతాయి. తవ్వకాల అనుమతికి కనీసం దరఖాస్తు కూడా చేయకుండా రూ. కోట్ల ఖనిజం కొల్లగొడుతున్నా అధికారులు కన్నెత్తి చూడరు. తమ పరిధిని దాటి భూగర్భంలో పక్కోడి గనిలోనూ, రైతుల పొలాల్లోనూ, ప్రభుత్వ భూముల్లోనూ అక్రమంగా ఖనిజాన్ని దోచేస్తున్నా పట్టించుకునే నాథుడే లేడు. ఇలా చెప్పుకుంటూ పోతే కొండుపల్లి గనుల్లో అక్రమాలు కోకొల్లలు అనేది గనులు,భూగర్భశాఖ, గనులు భద్రతాశాఖ, రెవెన్యూ, విజిలెన్స్, పోలీసు శాఖలకు తెలియనిది కాదు. ఏళ్ల తరబడి నిబంధనలకు విరుద్ధంగా ఇక్కడ పెద్ద దోపిడీ జరుగుతున్నా తమ వాటా తమకు ముడుతుండటంతో ఆయా విభాగాల అధికారులు నెపం ఒకరి మీద ఒకరు నెట్టుకుంటూ పరోక్షంగా అక్రమాలకు ఊతమిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల అక్రమాల జోరు మరింత ఊపందుకుంది. ఫిర్యాదులు వెల్లువెత్తడంతో అధికారుల్లో కొద్దిగా చలనం మొదలైంది.

ఃపెద్దవడుగూరు మండలంలోని క్రిష్టిపాడు రెవెన్యూ పరిధిలో ఉన్న కొండుపల్లి గనుల్లో మూడు గనుల్లో అక్రమాలు జరిగే అవకాశం ఉందని, వాటిలో అక్రమ తవ్వకాలు జరిగితే తమకు పోలీసు రక్షణ కావాలంటూ గనులు, భూగర్భ శాఖ అధికారులు గత నవంబరు నెలలో పోలీసుల రక్షణ కోరారు. అయినప్పటికీ ఆ మూడు గనుల్లో అక్రమ తవ్వకాలు సాగిస్తున్నారనేది బహిరంగ రహస్యమే. దీంతో

గురువారం గనుల శాఖ అధికారులు పోలీసు రక్షణతో కొండుపల్లి గనుల్లో తనిఖీలు చేపట్టారు. ఇక్కడ దామోదర్ నాయుడుకు చెందిన సర్వే నం.1251-ఎ,బి,సి, 431-3,448-2, 477లలోని 4 హెక్టార్లలోనూ, రమేష్‌బాబుకు చెందిన సర్వే నం. 319-ఎ1, 319-బి1, లలోని 14.81 ఎకరాల్లోనూ, అనితకు చెందిన త్రయంబేకశ్వర్ మినరల్స్‌కు సంబంధించిన సర్వే నం.430-పి,1251-డి, 1251-ఇ,1251-ఎఫ్‌లలోని 1.69 హెక్టార్స్‌ల్లోనూ గనుల శాఖ ఉన్నతాధికారులు తవ్వకాల నిషేధిత ఉత్తర్వులు జారీ చేసినట్లు తాడిపత్రి గనుల శాఖ అధికారులు గతంలోనే ప్రకటించారు. ఈ నిషేధిత ప్రాంతాల్లో అక్రమ ఖనిజ తవ్వకాలు చేపడితే పోలీసుల రక్షణతో దాడులు చేస్తామని కూడా హెచ్చరించారు. ఈ క్రమంలో గురువారం గనుల శాఖ సాంకేతిక సహాయకులు వరప్రసాద్‌రెడ్డి పోలీసుల సహకారంతో దాడులు నిర్వహించారు. రమేష్‌బాబుకు చెందిన గనుల్లో అక్రమ తవ్వకాలు చేపడుతున్నట్లు గుర్తించారు. సదరు గనిని జప్తుచేస్తున్నట్లు ప్రకటించారు. ఇటీవల మరో చోట ఎలాంటి అనుమతులు లేకుండా తవ్వకాలు చేస్తున్న ప్రాంతానికి వెళ్లిన ఓ గనుల శాఖ అధికారిని అక్రమాల 'ఘనుడు' ఓ అధికార పార్టీ నాయకుని పేరు చెప్పి భయపెట్టే ప్రయత్నం చేసినట్లు, సదరు అధికారి అదే విషయాన్ని తన వెంట వస్తున్న మీడియా ప్రతినిధులకు చెప్పమని బదులివ్వడంతో కూలీలను అక్కడి నుంచి పంపించి వేసినట్లు విస్తృత ప్రచారం సాగుతోంది. ఎట్టకేలకు గనులశాఖ అధికారులు ఒక అడుగు ముందుకు వేయడం మంచిదేనని, నా తప్పు నీవు కాయి, నీ తప్పు నేను కాస్తా అనే విధంగా ఇక్కడ కొందరు గనుల యజమానుల పరిస్థితి తయారైందనే వాదనలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. అయితే అధికారులు దాడులు చేసి జప్తుచేసిన రమేష్‌బాబుకు చెందిన గనుల్లో పనులు చేయిస్తున్న ఓ వ్యక్తి తమతో పాటు అక్రమ తవ్వకాలు చేపడుతున్న మరిన్ని గనుల వివరాలను కూడా ఓ ప్రజాప్రతినిధి దృష్టికి తీసుకొని వెళ్లినట్లు ప్రచారం సాగుతోంది. సంబంధిత అధికారుల తదుపరి చర్యలు ఎలా ఉంటాయోననే విషయం చాలా మంది గనుల యజమానుల మధ్య చర్చనీయాంశంగా మారింది.

అక్రమ తవ్వకపు గనిని పరిశీలిస్తున్న అధికారులు

వేసవి రాకముంది తాగునీటి సమస్యలు పరిష్కరించాలని ఆదేశం

- వివిధ శాఖలలో నిధుల లభ్యత, వాటి వినియోగంపై సమీక్ష - 114 చెరువులకు ఎస్టిమేట్లు పూర్తి చేయండి

కళ్యాణదుర్గం జనవరి 8 ప్రభాతవార్త

గ్రామాల్లో వేసవిని దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు గ్రామాల్లో తాగునీటి సమస్యలు లేకుండా ఇప్పటినుంచి అవసరమైన ప్రణాళికలు అమలు చేసేందుకు అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆదేశించారు. గురువారం ప్రజావేదికలో వివిధ శాఖల అధికారులతో నియోజకవర్గ సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వసంత్ బాబు, డీఎమ్ అండ్ హెచ్ ఓ ఈబీ దేవి, డీఎస్పీ రవిబాబు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వివిధ శాఖలలో నిధుల లభ్యత, చేయవలసిన అభివృద్ధి కార్యక్రమాలు శాఖల వారీగా ఆయన సమీక్షించారు. 15వ ఆర్థిక సంఘం విధులతో చేపట్టవలసిన కార్యక్రమాలను వేగవంతం చేయాలని ఆదేశించారు. బి టి పి కుందుర్పి బ్రాంచ్ కెనాల్ ద్వారా 114 చెరువులకు నిర్దేశించిన పథకానికి సంబంధించి ఎస్టిమేట్లను తయారు చేయాలని సూచించారు. నియోజకవర్గంలో రాజముద్రతో కొత్తగా జారీ చేయబడిన రెవెన్యూ పట్టాదారు పాసు పుస్తకాలను రైతులందరికీ అందజేయాలని ఆదేశించారు. వచ్చే బడ్జెట్ కోసం కూడా మన నియోజకవర్గం నుంచి అభివృద్ధి కార్యక్రమాలు అవసరమున్నాయో వాటికీ తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.ప్రతి శాఖ నుంచి మన నియోజకవర్గానికి సంబందించిన పూర్తి చేయాల్సిన పనులు కూడా ఫిబ్రవరిలోగ పూర్తి చేయాలని, స్వచ్ఛ భారత్ ద్వారా మంజూరైన టాయిలెట్స్ కూడ త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు తెలియజేసారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను 29 మంది లబ్ధిదారులకు 23 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజలు ఇచ్చిన సమస్యల వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు ఇచ్చిన వినతి పత్రాలలోని సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత శాఖ అధికారులు సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం నాయకులు మోరేపల్లి మల్లికార్జున, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీదేవి, మండల కన్వీనర్ వెంకటేశులు పాల్గొన్నారు

వివిధ శాఖల అధికారులతో సమీక్షలో ఎమ్మెల్యే సురేంద్రబాబు

బాంబు బెదిరింపుతో కోర్టు ప్రాంగణంలో విస్తృత సోదాలు

కోర్టు ప్రాంగణంలో తనిఖీలు చేస్తున్న బాంబు స్క్వాడ్ బృందాలు

అనంతపురం సిటీ, జనవరి 8 ప్రభాతవార్త

కోర్టు ప్రాంగణాలు బాంబు ప్రాంగణాన్ని పేల్చేస్తామన్న బెదిరింపుతో జిల్లాకోర్టు ప్రాంగణంలో పోలీసు యంత్రాంగం బాంబు స్క్వాడ్ బృందాలతో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. టూటౌన్ సిఐ శ్రీకాంత్ తెలిపిన వివరాల మేరకు ప్రముఖ కోర్టులను ఆర్‌డిఎక్స్‌లతో పేల్చి వేయనున్నట్లు గుర్తు తెలియని వ్యక్తులు మెయిల్ ద్వారా బెదిరించినట్లు కోర్టు సిబ్బంది తమ దృష్టికి తీసుకొచ్చారన్నారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాలతో మూడు ఉబ్బందాలను ఏర్పాటు చేసి కోర్టు ప్రాంగణంలో విస్తృతంగా తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రత్యేకంగా ఏ కోర్టును పేల్చేస్తామతని స్పష్టంగా చెప్పనప్పటికీ ముందస్తుగా అప్రమత్తంలో భాగంగా విస్తృత తనిఖీలను చేపట్టడం జరిగిందన్నారు. మెయిల్ ఎ క్కడి నుంచి వచ్చినది సైబర్ టీం కూడా విచారణ చేస్తోందన్నారు. బాంబు బెదిరింపుతో కోర్టులలో సేవలను ఆపేసి పోలీసు యంత్రాంగానికి సిబ్బంది సహకరించారు. కోర్టు ప్రాంగణంలోని అన్ని ప్రాంతాలలో బాంబుస్క్వాడ్, డాగ్‌స్క్వాడ్‌లు విస్తృతంగా అనువనువునా తనిఖీలు చేపట్టారు.

హెచ్ఎం లకు ఇచ్చిన షోకాజ్ నోటీసులు వెనక్కి

- రాష్ట్ర విద్యాశాఖ అధికారుల ఆదేశాలతో నిర్ణయం
- ఉపాధ్యాయ సంఘాలు వ్యతిరేకించడమే కారణం

అనంతపురం న్యూటౌన్, జనవరి 8 ప్రభాతవార్త

తాజాగా ప్రధానోపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖ జారీచేసిన షోకాజ్ నోటీసులను వెనక్కి తీసుకుంది. ఆ మరసటి రోజు ఉపాధ్యాయ సంఘాలు తీవ్రస్థాయిలో వ్యతిరేకించడం జరిగింది. దీంతో రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు షోకాజ్ నోటీసులను వెనక్కి తీసుకోవడం జరిగింది. పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణత శాతాన్ని పెంచడానికి రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు వందరోజుల యాక్షన్ ప్లాన్ ను అమలు చేస్తున్నారు. ప్రతిరోజు విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి అందులో వచ్చిన మార్కులను యాప్లో అప్లోడ్ చేయించాల్సిన బాధ్యత ఆయా ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్ దే. కానీ యాప్ లో మార్కుల అప్లోడ్ చేయడం లేదని రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులు గుర్తించి రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్ కు షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరిగింది. అందులో భాగంగా ఈనెల మూడవ తేదీ అనంతపురం జిల్లా లో కూడా 40 మంది ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్ కు డీఈఓ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. అయితే ఈ విషయం పైన రోజు అన్ని ఉపాధ్యాయులు వ్యతిరేకిస్తూ పత్రిక ప్రకటనలు ఇవ్వడం జరిగింది. ఈ విషయము రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో వెంటనే ఇచ్చిన షోకాజ్ నోటీసులను వెనక్కి తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో జిల్లా విద్యాశాఖ అధికారులు కూడా ఇచ్చిన నోటీసులకు మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని పొందుపరచినప్పటికీ.... రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాలతో ఇచ్చిన షోకాజ్ నోటీసులను వెనక్కి తీసుకున్నారు. దీంతో ఉపాధ్యాయ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. దీనిపైన డీఈఓ ను అడగగా.... షోకాజ్ నోటీసులు ఇవ్వాలని నిర్ణయించామని, అయితే వాటిని ఉపసంహరించుకోవడం జరిగిందని తెలిపారు.

అట్టహాసంగా అనంతపురం మార్కెట్‌యార్డ్ పాలకవర్గ ప్రమాణ స్వీకారం

తొలిసారి మహిళకు ఛైర్మన్‌గా అవకాశం కల్పించారు: బల్లా పల్లవి

- ఛైర్మన్ గా బల్లా పల్లవి, వైస్ ఛైర్మన్ గా అర్షదుల్లాలు ఇతర పాలకవర్గం ప్రమాణస్వీకారం
- పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా, అహుడా ఛైర్మన్ టీసీ వరుణ్, పార్టీ పరిశీలకులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, బిజెపి నాయకులు

ఛైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేస్తున్న బొల్లా పల్లవి,వైస్ ఛైర్మన్ గా ప్రమాణస్వీకారం చేస్తున్న అర్షదుల్లా , ప్రమాణ స్వీకారం చేస్తున్న పాలకవర్గ సభ్యులు

అనంతపురం జనవరి 8 ప్రభాతవార్త

అనంతపురం మార్కెట్ యార్డు నూతన పాలకవర్గం అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేసింది. ఈ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, అహుడా చైర్మన్ టి సి వరుణ్, పార్టీ పరిశీలకులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తదితరులు హాజరై పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. చైర్మన్ బల్ల పల్లవి, వైస్ చైర్మన్ అర్షదుల్లా లతో పాటు ఇతర సభ్యులు ఉన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ బొల్లాపల్లవి మాట్లాడుతూ తనను చైర్మన్ గా ఎంపిక చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి, మంత్రి నారా లోకేష్ కు, ముఖ్యంగా ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ కు, ఎంపీ అంబిక లక్ష్మీనారాయణకు, ఇతర పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే దగ్గుపాటి సహకారంతో మార్కెట్ యార్డును నెంబర్ వన్ స్థానంలో నిలబెడుతా అన్నారు. ఎమ్మెల్యే దగ్గుబాటి మాట్లాడుతూ టీడీపీ ఎప్పటికీ మహిళలకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు.అందులో భాగంగానే బల్లా పల్లవి మార్కెట్ యార్డ్ ఛైర్మన్ పదవి ఇచ్చారని,గత ఐదేళ్లలో మార్కెట్ యార్డును సర్వనాశనం చేశారని విమర్శించాడు.ఇక్కడ కనీస సౌకర్యాలు కల్పించలేకపోయారు, ఇష్టారాజ్యంగా మారిందని, నూతన పాలక వర్గంతో కలసి దీనిని పూర్తి స్థాయిలో చక్కదిద్దుతామన్నాడు.1015 శాతం వృద్ధి రేటును చూపిస్తామని,రాష్ట్రంలో రైతులకు ఏ కష్టం వచ్చినా కూటమి ప్రభుత్వం ఆదుకుంటోందని,పొగాకు, మామిడి, ఉల్లి వంటి పంటల్లో రైతులు నష్టపోతే.. ఆర్థికంగా ఆదుకున్నామని, లక్ష హెక్టార్లకు పైగా అనంతలో డ్రిప్ ఇచ్చామన్నాడు.పండ్ల ఆధారిత పరిశ్రమలను అనంతలో నెలకొల్పబోతున్నామని ఇది రైతు పక్షపాత ప్రభుత్వం.. ఎమ్మెల్యే దగ్గుపాటి పేర్కొన్నారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అనంతపురం మార్కెట్ యార్డుకు ఒక చరిత్ర ఉందని, చీనీ మార్కెట్ కు రాష్ట్రంలో అగ్రగామిగా గుర్తింపు ఉందన్నారు.నూతన పాలక వర్గం దీనిని మరింత అభివృద్ధి చేస్తుందని,సమిష్టి కృషితో మార్కెట్ యార్డ్ ను ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున పార్టీ అభిమానులు నాయకులు ర్యాలీగా తరలివచ్చి నూతన పాలకవర్గ సభ్యులకు అభివాదం వ్యక్తం చేశారు.

హాజరైన కూటమి పార్టీల నాయకులు, అభిమానులు

ఎంపీ,ఎమ్మెల్యే, చైర్మన్, వైస్ చైర్మన్ లను గజమాలతో సన్మానిస్తున్న పార్టీ అభిమానులు

తాగునీటి సమస్య పరిష్కారంకు ప్రణాళిక సిద్ధం

సమావేశంలో మాట్లాడుతున్న మార్కెట్ యార్డ్ చైర్మన్

డి.హిరెహాళ్ జనవరి 8 ప్రభాతవార్త

మండలంలో తాగునీటి సమస్య పరిష్కారం కు సమ్మర్ ప్రణాళిక సిద్ధం చేశామని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ధనుంజయ సాధారణ సర్వసభ్య సమావేశంలో తెలిపారు. గురువారం డి.హిరెహాళ్ మండల సాధారణ సర్వసభ్య సమావేశం ను ఎంపీడీవో దాస్ నాయక్ ఎంపీపీ మల్లాపురం పవిత్ర అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఈ తమ శాఖా పరంగా గత మూడు నెలల ప్రగతిని వివరిస్తూ రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని మండల

సర్వసభ్య సమావేశంకు హాజరైన సభ్యులు

ప్రజల తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు జాగ్రత్తలు చేపట్టినట్లు ఆయన చెప్పారు. ముందస్తు చర్యల్లో భాగంగా మండల పరిధిలోని 29 గ్రామాలకు రెండు నెలల్లోగా శ్రీరామరెడ్డి తాగునీటి పథకం ద్వారా తాగునీరు అందించడం జరుగుతుందన్నారు. తాగునీటి ట్యాంకులు లేని గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉన్న సమయాన్ని గుర్తించి ఆ వేళల్లో నేరుగా కుళాయిల ద్వారా తాగునీరు అందించనున్నట్లు ఆయన సభకు విన్నవించారు. ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కృషితో అమృత జల ధార పథకం ద్వారా రాయదుర్గం నియోజకవర్గం లో సమృద్ధిగా తాగునీరు అందించేందుకు రూ. 399 కోట్ల మేర నిధులు మంజూరయ్యాయని ఆయన ఈ సందర్భంగా సభకు వివరించారు. ఈ నిధులతో రోజుకు ఒక వ్యక్తికి 55 లీటర్లు నీరు అందించడం జరుగుతుందని, ఈ నిధులతో నీటి ట్యాంకులు లేని గ్రామాల్లో నీటి ట్యాంకులు, పైపులైన్లు, కుళాయిలు ఏర్పాటు చేసి ప్రజలకు తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని ఆయన సభ్యులకు సూచించారు. అభివృద్ధికి నిధులు సమకూర్చుకుందాం మండల సమగ్రాభివృద్ధికి అందరం కలిసికట్టుగా నిధులు సమకూర్చుకొని అధికారులతో సమన్వయంగా వ్యవహరిస్తూ ముందుకు సాగుదామని రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతరెడ్డి సభ్యులకు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని గొడిసెలపల్లి గ్రామ ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఎంపీపీ మానవతా దృక్పథంతో రూ. 12 లక్షల నిధులు సమకూర్చాలని, మరో రూ. 6 లక్షలు పంచాయతీ నిధుల నుండి సర్పంచు సమకూర్చాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అందుకు స్పందించిన ఎంపీపీ, సలహాదారులు వన్నారుస్వామి బ్రాండ్ పొజిషన్ను బట్టి సమకూరుస్తామని సూచించారు. గోడిసెలపల్లి గ్రామపంచాయతీ సర్పంచు సలహాదారులు తిమ్మారెడ్డి మాట్లాడుతూ సర్పంచు సభ్యులతో చర్చించి పంచాయతీ నిధుల నుండి నిధులు సమకూర్చేందుకు అంగీకారం తెలిపారు. నిధుల మంజూరుకు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎంపీపీ కి వినతిపత్రం సైతం అందించారు. మండల అభివృద్ధికి నిధులు అవసరమైనప్పుడు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి అవసరమైన నిధుల మంజూరుకు సభ్యులందరి తరపున కృషి చేస్తానని మార్కెట్ యాడ్ చైర్మన్ సభలో సభ్యులకు తెలిపారు. ఈ సమావేశంలో తాసిల్దార్ సాకే శ్రీనివాసులు గత మూడు నెలల ప్రగతి నివేదికలు వివరిస్తూ అర్హులకు ఇల్లు పట్టాల మంజూరు, భూ సమస్యల పరిష్కారం, భూమి రీ సర్వే వివరాలు, రీ సర్వేలో చోటు చేసుకున్న రైతుల భూ పరిష్కారం సమస్యలు, రెవెన్యూ పాలనాపరమైన సమస్యలు పరిష్కరిస్తామని ఆయన సభ్యులకు తెలిపారు. ఈ సమావేశం కు ఎంపీటీసీలు, సర్పంచులు హాజరయ్యారు.

సమాచార హక్కు చట్టం 2005 నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు - అయ్యంకి సురేష్ బాబు

రాయదుర్గం జనవరి8 ప్రభాతవార్త

మాట్లాడుతున్న సురేష్ బాబు

సమాచార హక్కు చట్టం 2005 అతిక్రమిస్తే చర్యలు తప్పవని మన హక్కులు పోరాడు సాధించు ఉద్యమ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు అయ్యంకి సురేష్ బాబు హెచ్చరించారు ఇండియన్ యాక్ట్స్ అవేర్నెస్ వాలంటరీ గురువారం స్థానిక ఆర్గనైజేషన్ రాయలసీమ రీజనల్ చైర్మన్ బొమ్మిశెట్టి వెంకట రమణ కార్యాలయంలో " నిర్వహించిన కార్యక్రమంలో" ముఖ్య అతిథిగా ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు అయ్యంకి సురేష్ బాబు పాల్గొని మాట్లాడుతూ పాలనలో పారదర్శకత అధికారులలో జవాబు దారితనం సమాచార హక్కు చట్టం 2005 ద్వారా వస్తుందని, సమాచార హక్కు చట్టం ప్రకారం దాఖలైన అర్జీలకు నిర్ణీత వ్యవధిలో" స్పందించని, చట్ట ప్రకారం విచారణ నిర్వహించని అధికారులు కమీషన్ ముందు చట్ట విరుద్ధమైన దోషులుగా, కమీషన్ విదించు జరిమానాలు వ్యక్తిగత ధనంతో అర్జీ దారునికి చెల్లించడం, అట్టి షోకాజ్, జరిమానాలు సర్వీస్ రికార్డులో నమోదు అవ్వడమే కాక, అర్జీ దారులు అధికారి విధినిర్వహణలో నిర్లక్ష్యము, ఉద్దేశ పూర్తిగా నిర్లక్ష్యము వహించిరని, లేక అవినీతికి పాల్పడి నారనే అంశాలపై ఫిర్యాదు చేస్తే అధికారుల పై సివిల్ సర్వీస్ రూల్స్ ప్రకారం క్రమశిక్షణ చర్యలు తీసుకోబడతాయని అయ్యంకి అన్నారు, ఈ కార్యక్రమంలో" షేక్ గౌస్, శంకర్ అప్పా, ఈశ్వర్ రెడ్డి, షేక్ అబ్దుల్లా, కృష్ణా రెడ్డి, తిమ్మ రాజులు, స్థానికులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇతరులు ఆక్రమించిన ఇంటి స్థలాన్ని హక్కుదారులకు అప్పగించండి

తహసిల్దార్‌కు బీసీ అధ్యక్షులు శివరామకృష్ణ వినతి

రొద్దం జనవరి 8 (ప్రభాతవార్త

తహసిల్దార్ మాట్లాడుతున్న బిసివి బృందం

)రొద్దం మండల కేంద్రంలో నర్సింహులుకు ప్రభుత్వం రెవెన్యూశాఖ ద్వారా ఇచ్చిన ఇంటిస్థలం ను చుట్టుపక్కల వారు ఆక్రమించుకున్న స్థలాన్ని తనకు ఇప్పించాలని హక్కుదారుడు నరసింహులు బహుజన చైతన్య వేదికను సంప్రదించి న్యాయం చేయాలని కోరారు. స్పందించిన బహుజన చైతన్య వేదిక అధ్యక్షులు తన బృందం గురువారం నరసింహులు ఇంటి స్థలాన్ని పరిశీలించారు. అనంతరం సమస్యను రొద్దం మండలం తాసిల్దార్ దృష్టికి తీసుకెళ్లగా తహసిల్దార్ సానుకూలంగా స్పందించి నరసింహులు ఇంటి స్థలాన్ని కొలతలు వేసి ఆయన స్థలాన్ని చూపించి న్యాయం చేయాలని ఆదేశించారు. రెండు రోజులో న్యాయం చేస్తామని తాసిల్దార్ హామీ ఇవ్వడం జరిగిందని శివరామకృష్ణ తెలిపారు. పేదలు,మధ్య తరగతి వారు ప్రభుత్వం వారి నుంచి ఇంటి నివాస పట్టాలు తీసుకున్న వెంటనే సంబంధిత నివాస స్థలాన్ని ఏదో విధంగా భద్రపరుచుకోవాలని లేదంటే అనవసరమైన సమస్యలు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు నిత్యం మనం గమనిస్తున్నామని శివరామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో చైతన్య వేదిక గౌరవ అధ్యక్షుడు రొద్దం బాబు ప్రసాద్, కోశాధికారి రాంపురం రామాంజనేయులు, మైనార్టీవింగ్ రాష్ట్ర నాయకులు ఆంద్రస్, పెనుగొండ మండల మీడియా ఇంచార్జ్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి కెవిఆర్ రూ. లక్ష విరాళం

హిందూపురం టౌన్ జనవరి 8 ప్రభాతవార్త

నగదు అందిస్తున్న కొండూరు వేణు

చిలమత్తూరు మండలం శెట్టిపల్లి గ్రామంలో వెలసిన శ్రీ వీరభద్ర స్వామి శివాలయం పునర్నిర్మాణం కోసం సీనియర్ నాయకులు కొండూరు వేణుగోపాల్ రెడ్డి లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు జయశంకర్ రెడ్డి, నంజిరెడ్డి, శంకర్ రెడ్డి లకు గురువారం నగదును అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

వైఎస్ఆర్సి యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా లోకేష్

హిందూపురం టౌన్ జనవరి 8 ప్రభాతవార్త

వైయస్ జగన్‌తో లోకేష్

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా హిందూపురానికి చెందిన వాల్మీకి లోకేష్ ను నియమిస్తూ ఆ పార్టీ అధిష్టానం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ దీపిక వేణురెడ్డి సిఫారసుతో ఈ కీలకమైన పదవి లోకేష్ కు దక్కింది. ప్రస్తుతం జిల్లా ఎన్నికల బూత్ కమిటీ అధ్యక్షులుగా ఆయన వివరిస్తున్నారు.

డ్రోన్ కెమెరాలతో పోలీసులు ప్రత్యేక నిఘా

హిందూపురం టౌన్ జనవరి 08 ప్రభాతవార్త

డ్రోన్ ఆపరేట్ చేస్తున్న పోలీసులు

డ్రోన్ కెమెరాతో తీసిన చిత్రం

హిందూపురం పట్టణం సమీపంలోని లేపాక్షి మండలం తిలక్ నగర్ ప్రాంతంలో గురువారం హిందూపురం రూరల్ సీఐ జనార్ధన్, లేపాక్షి ఎస్ఐ సిబ్బందితో కలిసి ఆ ప్రాంతాన్ని డ్రోన్ కేమెరాలతో పర్యవేక్షించారు. అటవీ ప్రాంతంలో అనుమానాస్పద వ్యక్తుల సంచారం, అక్రమ కార్యకలాపాలు, ప్రజా భద్రతకు విఘాతం కలిగించే వాటిని గుర్తించేందుకు డ్రోన్ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని రూరల్ సీఐ జనార్ధన్ తెలిపారు. తిలక్ నగర్ భౌగోళిక పరిస్థితులు, మార్గాలు, చెరువులు, తదితర వాటిని డ్రోన్ కెమెరాలతో చిత్రీకరించి పరిశీలించారు. డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఉంచడం ద్వారా అక్రమ కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయొచ్చని సీఐ తెలిపారు. గ్రామాలలో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సిఐ తెలిపారు.

రైల్వే స్టేషన్‌కి వెళ్ళాలంటే నరకమే..

రైల్వే స్టేషన్ రోడ్డు షాపులను తొలగించిన అధికారులు...

గుంతకల్ రైల్వే జనవరి 08 ప్రభాత వార్త

రైల్వే స్టేషన్ రోడ్డుకు అడ్డంగా ఉన్న షాప్ ను తొలగిస్తున్న రైల్వే అధికారులు..

గుంతకల్ రైల్వే డివిజన్లోని గుంతకల్ రైల్వే స్టేషన్ అందంగా ఆధునికరంగా సౌకర్యాలతో అభివృద్ధి చేస్తున్న రైల్వే స్టేషన్ కు వెళ్లాలంటే రైలు ప్రయాణికులు ఇబ్బందులు గురవుతున్న నేపథ్యంతో రైల్వే అధికారులు ఎట్టకేలకు రైల్వే ఇంజనీర్లు రైల్వే ఆర్పిఎఫ్ సిబ్బంది దగ్గర ఉండి రైల్వే స్టేషన్ కు వెళ్ళు రోడ్డుకు అడ్డంగా ఉన్న కొన్ని షాపులను తొలగించడం జరిగించారు.ఒకప క్క పట్టణంలో పెద్దపెద్ద షాపింగ్ మాల్స్ తెరడంతో రైల్వే స్టేషన్కు వెళ్లి దారి ఇరుకుగా మారడంతో కొన్ని షాపులను తొలగించడం ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క రైల్వే స్టేషన్ కు వెళ్లి దారిలో మద్యం షాపులు, ఉండడంతో మద్యం ప్రియులు రోడ్డుకు అడ్డంగా తమ వాహనాలను నిలవడం రైల్ ప్రయాణికులకు ఇబ్బందిగా కలుగుతుందని ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అదే రోడ్డును డబుల్ రోడ్డు ఏర్పాటు చేయగలరని రైల్వే అధికారులకు కోరుకుంటున్నారు.

"పోక్సో చట్టంపై అవగాహన సదస్సు

రాయదుర్గం జనవరి 8 ప్రభాతవార్త

పోక్సో చట్టంపై విద్యార్థులు అవగాహన కల్పించుకోవాలని రాయదుర్గం సర్కిల్ ఇన్స్పెక్టర్ జయ నాయక్ విద్యార్థులకు సూచించారు గురువారం రాయదుర్గం మండలం ఊడేగోళం గ్రామం కేటీఆర్ డిగ్రీ కళాశాలలో పోక్సో చట్టం పై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సీఐ జయనాయక్ మాట్లాడుతూ కే.టి.యస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈరోజు పోక్సో చట్టంపై ఒకరోజు వర్క్ షాప్ ను నిర్వహించడం జరిగింది. దీనికి రిసోర్స్ పర్సన్స్ గా రాయదుర్గం పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ జయ నాయక్ మాట్లాడుతూ అఘాయిత్యాలు జరుగుతున్న నేపద్యంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ జయ నాయక్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, పోక్సో చట్టం పైన అవగాహన కల్పిస్తూ 2012లో రూపొందించిన ఈ చట్టాన్ని అనుసరించి మహిళ లపట్ల, అమ్మాయిలు పట్ల లైంగిక దాడి వేధింపులు, దాడి చేయడం గాయపరచడం అనేవి నేరమని అది భర్త అయినా సరే వారి ఇష్టానికి వ్యతిరేకంగా అఘాయిత్యాలకు పాల్పడం నేరమే అవుతుందన్నారు. అమ్మాయిలు అబ్బాయిలకి ఎలాంటి అవకాశాలు ఇవ్వకూడదన్నారు. వారికి అవకాశాలు ఇచ్చేదాన్ని బట్టి ప్రమాదాల్లో పడడం జరుగుతున్నదని ఈ విషయం పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు . మరొక రిసోర్స్ పర్సన్ న్యాయవాది రమ్య శ్రీ మాట్లాడుతూ పోక్సో చట్టం రావడానికి ముందు ఇండియన్ పీనల్ కోడ్ సెక్షన్లు ఉన్నప్పటికీ అలాగే ఈ చట్టం రాకముందు చాలా అఘాయిత్యాలు అమ్మాయిలపై జరిగినప్పటికీ, తమ మీద జరిగిన అఘాయిత్యాల గురించి బయట ప్రపంచానికి చెప్పే అమ్మాయిల శాతం చాలా తక్కువ ఉండడం జరుగుతున్నదని, అందువల్ల భారత ప్రభుత్వం అమ్మాయిల కోసమే ఈ పోక్సో చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. ఇది అమ్మాయిలకు రక్షణకు ఒక బలమైన చట్టం. దీనిపైన అవగాహన పెంచుకొని ఎలాంటి సందర్భాల్లో పురుషులు చేసే ఎలాంటి అకృత్యాలకు ఏఏ విధంగా శిక్ష అమలు చేయబడుతుందో తెలుసుకొని చైతన్యవంతులు కావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సురేష్ గారు చట్టాన్ని గురించి చక్కగా వివరించారు అలాగే ఐసిడిఎస్ సూపర్వైజర్లు నాగరత్న, జ్యోతిలక్ష్మి బాల్యవాహాలు గురించి మరియు అమ్మాయిలు జాగ్రత్తగా వివరించాల్సిన తీరు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మరియు ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ కే లక్ష్మీనారాయణ, ప్రోగ్రాం కోఆర్డినేటర్ సునీల్ కన్నా, ఆర్గనైజింగ్ సెక్రటరీ కిరణ్ జక్కల, అధ్యాపకులు బాల నరసింహులు, బాబు డి నారాయణ, వినోద్ కుమార్, మల్లికార్జున, దొడ్డ నాగప్ప నాగరాజా రెడ్డి, ఏ.ఎస్ విజయ్ కుమార్, ఎం. లక్ష్మీనారాయణ ఎన్ఎస్ ఎన్సిసి క్యాడెట్లు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

ఎస్‌సి కమిషన్ సభ్యురాలికి ఘన సత్కారం

లేపాక్షి, జనవరి 8 ప్రభాతవార్త

ఎస్‌సి కమిషన్ సభ్యురాలు రామాంజనమ్మను సత్కరిస్తున్న దృశ్యం

లేపాక్షి మండల పరిధిలోని కల్లూరు గ్రామానికి చెందిన రామాంజ నమ్మను అధిష్టా నం ఎస్‌సి కమి షన్ సభ్యురాలిగా ఎంపిక చేసింది. ఈ సందర్భంగా కోడిపల్లి, కంచిసముద్రం, తదితర గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఆమెను గురువారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషిచేసిన ప్రతి ఒక్కరికి అధిష్టానం గుర్తించి ఉన్నత పదవులను కట్టబెడుతుందన్నారు. ఆకోవలోనే రామాంజనమ్మకు ఎస్‌సి కమిషన్ సభ్యురాలిగా అధిష్టానం నియమించిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గంగాధర్, మాజీ సర్పంచు జయకృష్ణరెడ్డి, బిసి సెల్ ఉపాధ్యక్షులు నాగరాజు, మురళీ, శంకర్, రాజశేఖర్‌రెడ్డి, కంచిసముద్రం చంద్రశేఖర్, తిప్పరెడ్డి, సతీష్, లక్ష్మినారాయణ, బాలు, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

ఇరుముడితో శబరిమల బయలుదేరిన స్వాములు

కనేకల్లో జనవరి 08 ప్రభాతవార్త

ఇరుముడితో శబరిమలైకి బయలుదేరిన స్వాములు

కనేకల్ పట్టణంలోని శ్రీ చిక్కనేశ్వర వడియార్ చెరువు గట్ట దగ్గర వెలిసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో గురువారం స్వాములకు ఇరుముడిని కట్టారు, ఈ కార్యక్రమంలో స్వాములు ఉదయం నుండి అయ్యప్ప స్వామికి అభిషేకాలు నిర్వహించి పూజలు ఘనంగా నిర్వహించారు, అనంతరం అయ్యప్ప మాల ధరించిన స్వాములకు పెద్ద స్వామి వారిచే చిన్న స్వాములకు ఇరుముడి కట్టి స్వామియే శరణమయ్యప్ప అంటూ స్వాములు భక్తులు అందరూ శబరిమలై కి ఆలయం చుట్టూ ప్రతిచనులు గావించి స్వాములు శబరిమలైకి దర్శనానికి స్వాములు గీతాంజలి టెక్స్టైల్స్ సూర్యప్రకాష్ స్వామి, తనయుడు హెచ్ ఎల్ సి నాగప్ప స్వామి, సప్తగిరి హార్డ్వేర్ తిమ్మప్ప స్వామి, అంజలి ఫోటో స్టూడియో మల్లీ స్వామి ఇంకా ఇతరులు స్వామి దర్శనానికి బయలుదేరి వెళ్లారు.

సాయికాలేశ్వర్ జయంతి సందర్భంగా మెగా మెడికల్ క్యాంపు

- షిరిడిసాయి గ్లోబల్ ట్రస్ట్ విద్యావైద్యానికి అధిక ప్రాధాన్యతనిస్తోంది - కాలేశ్వరస్వామి ఆశయ సాధనలో షిర్డీసాయి గ్లోబల్ ట్రస్ట్ సేవలు కొనసాగుతాయి - షిరిడిసాయి గ్లోబల్ ట్రస్ట్ చైర్ పర్సన్ శిల్పా,కుమార్తె నవ్యశ్రీ

సాయికాలేశ్వర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ట్రస్ట్ చైర్పర్సన్ కుటుంబ సభ్యులు , వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న విదేశీ వైద్యులు, రూ.4లక్షల చెక్కును అందజేస్తున్న శిల్పా,నవ్యశ్రీ

పెనుకొండ జనవరి 8 (ప్రభాతవార్త)

షిరిడి సాయి గ్లోబల్ ట్రస్ట్ విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని షిరిడిసాయి గ్లోబల్ ట్రస్ట్‌చైర్‌పర్సన్‌శిల్పాతెలిపారు.బుధవారం పెనుకొండ పట్టణంలోని శిరిడిసాయి గ్లోబల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో సాయికాలేశ్వర్ 53వ జయంతిని ఘనంగా నిర్వహించారు.మొదట సాయికాలేశ్వర్ సమాధివద్ద ట్రస్ట్ చైర్‌పర్సన్ శిల్ప,నవ్యశ్రీ, మదన్ కుమార్ రెడ్డిలు పుష్పాంజలి ఘటిస్తూ ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ సీనియర్ న్యాయవాది గురుప్ర సాద్, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు పెనుకొండ బ్రాంచ్ చీఫ్‌మేనేజర్ రాజశేఖర్,బ్యాంక్‌సిబ్బంది మంజునాథ్,ప్రగతి గ్లోబల్‌జెన్ విద్యాసంస్థల కరస్పాండెంట్ శ్రీనివాసులు,సీఅండ్ ఐజిమిషన్‌చర్చి కార్యదర్శి జాన్‌ప్రియనాథ్,ట్రస్ట్ సిబ్బందినాగిరెడ్డి, చిట్టిబాబు, హరిప్రసాద్,విదేశీ వైద్యులు, తదితరులు సాయికాలేశ్వర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తూ నివాళులర్పించారు.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్‌పర్సన్ శిల్ప మాట్లాడుతూ సాయికాలేశ్వర్ ఆశయసాధనలో భాగంగా ట్రస్ట్ సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తున్నామ ని, స్వామి జయంతి సందర్భంగా గత కొన్ని సంవత్సరములుగా మెగా మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నామని ఈ సంవత్సరం నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపులో దాదాపు 1000మంది పాల్గొననున్నారు అని తెలిపారు.2007లో స్వామి ద్వారా ప్రారంభించబడిన నవ్యశ్రీ కంటి ఆసుపత్రి ద్వారా ప్రతినెల దాదాపు100మందికి పైగా క్యాస్టాక్ సర్జరీలు జరుగుతున్నాయని,సర్జరీలు జరిగిన వారందరికీ అవసరమైన పరికరాలు మందులు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీనియర్ న్యాయవాది గురుప్రసాద్ మాట్లాడుతూ సాయికాలేశ్వర్ లేకపోయినా ఆయన ఆశయాలు జీవించి ఉన్నాయని గ్లోబల్ ట్రస్ట్ ద్వారా ట్రస్ట్ చైర్ పర్సన్ శిల్ప సేవలను కొనసాగించడం అభినందనీయమని తెలిపారు. పెనుకొండ పట్టణంలో నిర్వహించిన రాయల పట్టాభిషేక మహోత్సవం కార్యక్రమంలో దాదాపు మూడు లక్షల మందికి ట్రస్ట్ ద్వారా అన్నదానం నిర్వహించడం జరిగిందన్నారు. ఉన్నత విద్యలు ముగించుకొని వచ్చిన తర్వాత నవ్యశ్రీ కూడా సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ ప్రజలకు సేవలు అందించాలని తెలిపారు.నవ్యశ్రీ మాట్లాడుతూ తనతల్లి సహకారంతో తండ్రి ఆశయసాధనకు కృషిచేస్తానని ఆయనఆశయాలను కొనసాగిస్తానని తెలిపారు. మెడికల్ క్యాంపు లో ఈఎన్టీ స్పెషలిస్ట్ జర్మనీవైద్యులు డాక్టర్‌సుసేన,డెర్మటాలజీ వైద్యులు క్రిస్టియన్ ,డెంటిస్ట్ డేనియల్ జూలియట్,డెంటిస్ట్ డాక్టర్ సుహిత,ఫిజియోథెర పిస్ట్ డాక్టర్ ఫ్రీజన్ రోస్, బెంగళూరు నుండి వచ్చిన ఆడియోల జిస్ట్ లు రిచర్డ్,జాన్ పీటర్‌లు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ క్యాంపులో 92 మందికి 105 వినికిడి యంత్రాలు,కంటి ఆపరేషన్ చేసిన వారికి 60 మందికి కంటి అద్దాలు శిల్పా, నవ్యశ్రీ, మదన్ కుమార్ రెడ్డి, సీనియర్ న్యాయవాది గురుప్రసాద్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.

మాక్ అసెంబ్లీ విజేత అభిజ్ఞకు ఎమ్మెల్యే సన్మానం

కళ్యాణదుర్గం జనవరి 8 ప్రభాతవార్త

మాక్ అసెంబ్లీ విజేత అభిజ్ఞను అభినందిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు నిర్వహించిన మాక్ అసెంబ్లీ కార్యక్రమంలో కళ్యాణదుర్గం ప్రాంతం నుండి పాల్గొన్న అభిజ్ఞ అనే విద్యార్థి ప్రతిపక్ష నేతగా ప్రజా సమస్యలను ప్రస్తావించిన తీరు అందరినీ ఆకట్టుకుందని ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. ప్రజా వేదికలో అభిజ్ఞను సాధవుతో సన్మానించి పుష్పగుచ్చం ఇచ్చి ప్రశంసించారు. ఈ సందర్భంగా అభిజ్ఞ మాక్ అసెంబ్లీలో తన అనుభవాన్ని వివరిస్తూ అసెంబ్లీ గురించి విద్యార్థులు అవగాహన చేసుకుని విధంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు తమకు మాక్ అసెంబ్లీలో మాట్లాడే అవకాశం గొప్ప అనుభవాన్ని ఇచ్చిందని అన్నారు. ఈ అవకాశం దక్కడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీదేవి పాల్గొన్నారు.

ఉరవకొండలో ప్రారంభమైన కందుల కొనగోలు కేంద్రం

-హాజరైన వ్యవసాయశాఖ అధికారులు, కూటమి పార్టీల నాయకులు

ఉరవకొండ, జనవరి 8 ప్రభాతవార్త

కందులను పరిశీలిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు, కూటమి నాయకులు

పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం మార్క్‌ఫెడ్, నాఫెడ్ ఆధ్వర్యంలో కందుల కొనగోలు కేంద్రం ప్రారంభమైంది. ఈ సందర్భంగా అక్కడ ఉరవ కొండ ఏడీఏ ఎస్.సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సభకు కూటమి పార్టీల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి నష్టపోకుండా చూడటానికే ప్రభుత్వం కందుల కొనగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసిందని దాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్ ధర కంటే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర దాదాపు వెయ్యి రూపాయలు అధికంగా ఉందని వివరించారు. వ్యవసాయశాఖ అధికారులు మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాల్లో పేర్లు రిజి స్ట్రేషన్ చేసుకున్న రైతులు కొనగోలు కేంద్రంలో పంటను క్వింటాల్ 8,000 రూపాయలతో విక్రయించుకోవాలన్నారు. ఒక ఎకరానికి 5 క్వింటాళ్ల చొప్పున నాఫెడ్, నాలుగు క్వింటాళ్ల చొప్పున మార్క్‌ఫెడ్ వారు ఈ-పంట నమోదు ఆధారంగా కొనగోలు చేస్తారన్నారు. కందుల తేమశాతం 12గా ఉండాలని నిబంధనలు ఉన్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్.మహబూబ్ బాషా, ఏవో బి.రామకృష్ణుడు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎన్.విజయభాస్కర్, కార్యదర్శి మోపిడి గోవిందు, పట్టణ అధ్యక్షులు మాదినేని రామాంజినేయులు, ఏఎంసీ మాజీ ఛైర్మెన్ దేవినేని పురుషోత్తం, మాజీఎంపీపీలు వి.సుంకరత్నమ్మ, కె.జె.కుళ్లాయప్ప, వ్యాసాపురం సర్పంచ్ కె.సీతారాములు, బీజేపీ రాష్ట్ర నాయకులు మాదినేని లక్ష్మీనారాయణ, తెలుగుదేశం పార్టీ నాయకులు యర్రగుంట్ల వెంకటేశులు, యేళ్ళ తిమ్మప్ప, సి.నాగేశ్వరరావు, నెట్టం రాంబాబు, పాల గోవిందు, కరీం పాల్గొన్నారు.

పలు పంటలను పరిశీలించిన వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్ శివనారాయణ

బెలుగుప్ప, జనవరి 8 ప్రభాతవార్త



రైతులతో మాట్లాడుతున్న డా.శివనారాయణ

కృషి విజ్ఞాన కేంద్రం ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్

అభివృద్ధి పనులు, ఇంటి,నీటి పన్ను వసూళ్లపై కమీషనర్ సమీక్ష

అధికారుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ బాలస్వామి

అనంతపురం జనవరి 8 ప్రభాతవార్త

నగర అభివృద్ధి, ఇంటి, నీటి పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సాధించాలని అధికారులకు కమిషనర్ బాలస్వామి సూచించాడు. గురువారం ఆయన చాంబర్ లో ఆయా విభాగాధిపతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి సమీక్షించాడు. నగర అభివృద్ధికి పన్నులే ప్రధాన ఆదాయ వనరులు అని వీటిని సకాలంలో వసూలు చేస్తే నగర ప్రగతి సాధ్యమవుతుందని కమిషనర్ సిబ్బందికి తెలిపారు, ప్రస్తుతం కేవలము 35.53 శాతము పన్ను వసూళ్లయిందని ఆర్థిక సంవత్సరం ముగింపునకు కేవలం రెండు నెలలు మాత్రమే ఉన్నందున వంద శాతం పన్ను వసూళ్లు చేయాలనే లక్ష్యంతో అధికారులు, సిబ్బంది చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధముగా ప్రస్తుతము జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలనీ నగరప్రజలకు అన్ని విదాల మౌలిక వసతులను తప్పక కల్పించాలని ఈ సందర్భముగా కమిషనర్ బాలస్వామి సమీక్ష లో తెలియ చేసారు. ఈ సమావేశములో ఎస్. ఈ రాజశేఖర్, డిప్యూటీ కమిషనర్ అంజయ్య, ఈఈలు షాకీర్, చంద్రశేఖర్, కార్యదర్శి సునీత , రెవెన్యూ అధికారులు లక్ష్మీ దేవి, దేవశంకర్‌లతో పాటు ఆయా విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

నగర టిడిపి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా సుధాకర్ యాదవ్, ఫిరోజ్ అహ్మద్ లు

టిడిపి నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా సుధాకర్ యాదవ్, ఫిరోజ్ అహమ్మద్

అనంతపురం జనవరి 8 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షుడిగా సుధాకర్ యాదవ్, ప్రధాన కార్య దర్శిగా ఫిరోజ్ అహ్మద్ లను గురువారం ప్రకటిం చారు. ఈ సందర్భంగా నూతన కమిటీతో ఆయన మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో క్లీన్ స్వీప్ లక్ష్యంగా పని చేయాలన్నారు. పార్టీలో ఎక్కడా కార్యకర్తలు ఇబ్బందులు పడకూడదని ఎమ్మెల్యే సూచించాడు. అనంతపురం నగర తెలుగుదేశం పార్టీలో కొత్త టీం వచ్చింది. నూతన నగర కమిటీని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రకటించారు. నగర ఉపాధ్యక్షుడిగా పావురాల చంద్రశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా దాసరి రాము, బాలసుబ్రహ్మణ్యం, హనుమాన్ నాగేంద్ర, కార్యదర్శులుగా హరికృష్ణ, పద్మావతి, దుర్గా ప్రసాద్, ట్రెజరర్ గా విక్రమ్ సింగ్‌లను నియమించారు. ఈ సందర్భంగా నూతన టీంకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.

బహుజనుల అభ్యున్నతే లక్ష్యం

- ఏఐబీడబ్ల్యూఏ జిల్లా కమిటీ ఎంపికలో మనవల ఆంజినేయులు

అనంతపురం కల్చరల్, జనవరి 8 ప్రభాతవార్త

నూతన కమిటీ సభ్యులు

వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా అఖిల భారత బహుజనుల సంక్షేమ సంఘం పని చేస్తుందని ఆ సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మనవల ఆంజనేయులు పేర్కొన్నారు. గురువారం నగరంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో మనవల ఆంజనేయులుతోపాటు రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు గుండ్లపల్లి శాంతిరాణి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎంసీ నాగరాజుల ఆధ్వర్యంలో నూతన జిల్లా కమిటీని ఎంపిక చేశారు. నూతన కమిటీలో జిల్లా గౌరవాధ్యక్షుడు ముకుందాపురం రవిరాజ్, జిల్లా అధ్యక్షుడు పి.యాలేరు ఎగ్గిడి గోపాల్, జిల్లా మహిళా అధ్యక్షురాలు ఎం.జయమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్దప్ప గారి గంగాధర్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ముంతిమడుగు శ్రీరాములు, చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షుడు మల్లికార్జున, జిల్లా కార్యదర్శి కనుంపల్లి గోపాల్‌తోపాటు జిల్లా కార్యవర్గాన్ని ఎంపిక చేసిన నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. బహుజనుల సంక్షేమం కోసం తమవంతు కృషి చేస్తామని, తమపై నమ్మకం ఉంచి తమకు ఈ పదవులు ఇచ్చిన జాతీయ అధ్యక్షులు మనవల ఆంజనేయులు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గుండ్లపల్లి శాంతిరాణి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎంసీ నాగరాజులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

హజరత్ సయ్యద్ మసూద్ ఘాజీ స్వామి ఉరుసు విజయవంతం చేద్దాం

- ఎంపిడిఓ భాస్కర్

పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

శింగనమనల, జనవరి 8 ప్రభాతవార్త

మండల కేంద్రంలో వెలసిన హజరత్ సయ్యద్ ఘాజీ మసూద్ స్వామి ఉరుసును విజయవంతం చేద్దామని ఎంపిడిఓ భాస్కర్ పేర్కొన్నారు. ఈ నెల 16, 17, 18 తేదీలలో నిర్వహించనున్న ఉరుసు నిర్వాహణపై గురువారం దర్గా ఆవరణంలోని కమ్యునిటీ హాల్‌లో సిఐ కౌలుట్లయ్య, ఎంపిడిఓ భాస్కర్, డిప్యూటీ ఎంపిడిఓ అక్బర్, ట్రాన్స్‌కో ఏఈ సుదర్శన్‌రెడ్డి, పంచాయితీ ఈకార్యదర్శి తిప్పేస్వామి, ఆర్ఐ భాను, రాష్ట్ర నాయీబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ ఆదినారాయణ, ఆయకట్టు చైర్మన్ బోయ సత్యనారాయణ, దర్గా ముజావర్ దాదు, నూర్ మహ్మద్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కుల మతాలకు అతీతంగా స్వామివారి ఉరుసు కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరు అవుతారని, వారికి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సోదరులు మసూద్ వలి, అలీబాషా, టిడిపి నాయకులు వీరాంజినేయులు, ఫీల్డ్ అసిస్టెట్లు మహేష్, సురేష్, బోయ రాముడు తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు పనిచేస్తా

నార్పల జనవరి 08, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ ఉత్తమ కార్యకర్తగా నార్పల మండలానికి చెందిన దాసోళ్ల గణేష్ (వాలీబాల్ గణేష్)ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా సింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ చేతులమీదుగా ఉత్తమ సేవా కార్యకర్త ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి కోసం గత 14 సంవత్సరాలుగా అహర్నిశలు పనిచేశామన్నారు. కార్యకర్తగా నా సేవలను గుర్తించి ఉత్తమ కార్యకర్తగా ఎంపిక చేసినందుకు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి అన్నకి సింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కి కృతజ్ఞతలు తెలియజేశారు. టిడిపి పార్టీ కి కృషి చేయడంలో నా వెన్నంటి ఉండి నన్ను నడిపించిన సింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు అన్నకి టిడిపి జిల్లా నాయకులు ఆలం వెంకట నరసానాయుడు అన్నకి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తు లో కూడా పార్టీ కోసం కృషి చేస్తానని, పార్టీ అభివృద్ధి కి శక్తివంచన లేకుండా పనిచేస్తానన్నారు.

ఎమ్మెల్యే బండారు శ్రావణిని కలిసిన డేగల కృష్ణమూర్తి

ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి జ్ఞాపికను అందజేస్తున్న డేగల కృష్ణమూర్తి

శింగనమల, జనవరి 8 ప్రభాతవార్త

రాష్ట్ర పంచాయితీ రాజ్ ఛాంబర్ కార్యనిర్వహక కార్యదర్శి డేగల కృష్ణమూర్తిని గురువారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నిట్టూరు శివాజీ, బండి ఎరిస్వామి, కోయగూర పెద్దన్న, మల్లికార్జున, డేగల హరీష్, చాకలి శంకర్ తదితరులు ఉన్నారు.

తప్పనిసరిగా హెల్మెట్ ధరించండి !

మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ డి.శ్రీనివాసులును సత్కరిస్తున్న దృశ్యం

రాప్తాడు, జనవరి 8 ప్రభాతవార్త

యువతలో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించాలనే ఉద్దేశంతో మండల పరిధిలోనే హంపాపురం సమీపన ఉన్న శ్రీ వెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అనంతపురంలో విద్యార్థుల కోసం రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ డి. శ్రీనివాసులు ముఖ్య అతిథిగా పాల్గొని రోడ్డు భద్రతా నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమాలు రోడ్డు ప్రమాదాల నివారణలో కీలక పాత్ర పోషిస్తాయని, విద్యార్థులు రోడ్డు భద్రతకు సంబంధించిన నియమాలను తమ జీవితంలో అమలు చేసి, ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ విబిఆర్ శర్మ, చైర్మన్ బివి కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ వెన్నెపూస రవీంద్ర రెడ్డి పాల్గొన్నారు. అలాగే ఎండి. వెన్నెపూస రమాకాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా.టి.విష్ణు వర్ధన్, వైస్ ప్రిన్సిపల్ డా.ఎం.విజయ భాస్కర్ మాట్లాడుతూ.. రహదారి భద్రత వంటి సామాజిక బాధ్యతా కార్యక్రమాలను కళాశాలలో నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 300 మంది విధ్యార్థులు పాల్గొన్నారు.

ఈ పంట నమోదు వేగవంతం చేయాలి

జిల్లా వ్యవసాయ అధికారి రవి

రబీ పంటలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి రవి

గార్లదిన్నె, జనవరి 08,ప్రభాత వార్త:

గార్లదిన్నె మండల పరిధిలో రబీ సీజన్‌లో సాగు చేసిన పంటలకు సంబంధించి పంట నమోదు ప్రక్రియను అత్యంత ప్రాధాన్యంగా తీసుకొని వేగవంతం చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి రవి రైతు సేవా కేంద్రం సిబ్బందిని ఆదేశించారు. ప్రతి రైతు పంట వివరాలు ఖచ్చితంగా నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన రైతు బి. మల్లేశ్ సాగు చేసిన మొక్కజొన్న పంటను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. 754 రకం మొక్కజొన్నను సర్వే నంబర్ 4541దిలో 3.83 ఎకరాల విస్తీర్ణంలో సాగు చేసిన వివరాలను రైతుతో చర్చించారు. ఈ రబీ సీజన్ నుంచే రైతులు క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా తాము సాగు చేసిన పంటల వివరాలను స్వయంగా తెలుసుకునే వెసులుబాటు కల్పించామని తెలిపారు. పంట నమోదు చేయించుకోవడం ద్వారా వివిధ ప్రభుత్వ పథకాలకు అర్హత లభిస్తుందని వివరించారు. అలాగే వరి, మొక్కజొన్న తదితర పంటలకు యూరియాను సూచించిన మోతాదులోనే వినియోగించాలని, అధిక మోతాదులో వాడితే పంటలపై దుష్ప్రభావాలు చూపే అవకాశం ఉందని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఏఓ బాలునాయక్, మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్, రైతు సేవా కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమన్యాయం అందించడమే న్యాయవాది కర్తవ్యం

- జిల్లా సివిల్ జడ్జ్ రాజశేఖర్..
- విజయనగర్ లా కళాశాలలో అట్టహాసంగా ఫ్రెషర్స్ డే

విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా సివిల్ జడ్జ్ రాజశేఖర్

అనంతపురం, జనవరి 08, ప్రభాతవార్త బ్యూరో

సమాజంలో ప్రతి ఒక్కరూ చట్టంతో ముడిపడి అందరికీ సమన్యాయం అందించడమే న్యాయవాది యొక్క ప్రధాన కర్తవ్యమని అనంతపురం జిల్లా సివిల్ జడ్జ్ రాజశేఖర్ పేర్కొన్నారు. గురువారం అనంతపురంలోని శ్రీ విజయనగర లో కళాశాల నందు ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా జిల్లా సివిల్ జడ్జ్ రాజశేఖర్, కళాశాల వ్యవస్థాపకులు రామిరెడ్డి, కరస్పాండెంట్ శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపల్ రాఘవేంద్ర చారి, వైస్ ప్రిన్సిపాల్ మహేష్ లు పాల్గొన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి ప్రార్థన గీతంతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ రాజశేఖర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, మన దేశ స్వతంత్ర పోరాటంలో , దేశ నిర్మాణంలో కూడా న్యాయవాదులు ప్రముఖ పాత్ర పోషించారన్నారు. అలాంటి న్యాయవాద వృత్తిని ఎంచుకున్న యువతరం భవిష్యత్తులో సమాజంలోని రుగ్మతల ను రూపుమాపేలా వ్యవహరించి నవనిర్మాణ భరతావని కొరకు పాటుపడాలన్నారు. కళాశాల వ్యవస్థాపకులు ఎ.రామిరెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు క్రమశిక్షణ ఎంతో అవసరమని, విద్యను భారంగా కాకుండా మక్కువతో అభ్యసించాలన్నారు. ఈ సందర్భంగా మూట్ కోర్ట్ కాంపిటీషన్, యువ దినోత్సవం సందర్భంగా వయోవృద్ధులపై యువత బాధ్యత అనే అంశాలపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు యువతను ఉర్రూతలూగించాయి. ఈ సందర్భంగా కళాశాల సీనియర్ విద్యార్థులు నూతనంగా కళాశాలలో చేరిన విద్యార్థులకు సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫ్యాకల్టీ లు కల్పన, నిర్మల, రమ్య, సోనియా, కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

గంజాయి కట్టడికి పోలీసుల విస్తృత తనిఖీలు

కేఫ్‌లలో స్నిఫర్ డాగ్‌తో విస్తృత తనిఖీలు : వన్‌టౌన్ సిఐ వెంకటేశ్వర్లు.

అనంతపురం కలెక్టరేట్ జనవరి 8 ప్రభాతవార్త

తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

నగరంలో గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల అక్రమ వినియోగాన్ని అరికట్టేందుకు పోలీసులు ఉక్కుపాదం మోపారు. జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఆదేశాల మేరకు గురువారం అనంతపురం వన్ టౌన్ సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. వన్ టౌన్ పరిధిలోని అన్ని కాలనీలతో పాటు కేఫ్‌లలో స్నిఫర్ డాగ్ సహకారంతో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ముఖ్యంగా త్రీటౌన్ పరిధిలోని కేఫ్‌లు, టీవీ టవర్ ప్రాంతం, ఆర్టీవో ఆఫీస్ పరిసరాలు, హౌసింగ్ బోర్డ్, కలెక్టర్ ఆఫీస్, బుడ్డప్ప నగర్ తదితర ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల అక్రమ వినియోగం, నిల్వలు, రవాణా జరుగుతుందా అనే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. నగరంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగానే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వన్ టౌన్ సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రజల భద్రతే లక్ష్యంగా, గంజాయి కట్టడికి ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు. కేఫ్ నిర్వాహకులు చట్టాలను పాటిస్తూ పోలీసులకు సహకరించాలని, అలాగే ప్రజలు ఎవరైనా మత్తు పదార్థాల అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

సాగునీటి జలాల పై ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు వైసీపీకి లేదు

- టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు బండి ఆదినారాయణ

బుక్కరాయసముద్రం జనవరి 8 ప్రభాతవార్త

బండి ఆదినారాయణ

సాగు తాగునీటి జలాల పైన కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించే నైతిక హక్కు వైసీపీకి లేదు, వైసీపీ నేతలు వ్యాఖ్యలను ఖండిచిన టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు బండి ఆది నారాయణ, ఈ సందర్భంగా గురువారం విలే కర్లతో మాట్లడుతూ శింగనమల సమన్వయ కర్త మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్ నిన్నటి రోజున జిల్లా కేంద్రలోని హెచ్చ్ఎల్సీ కార్యాలయం దగ్గర చేపట్టిన నిరసన కార్యక్రమం అంతా ఒక నాటికియం అని వైసీపీ నాయకులు ఇదంతా తమ రాజకీయ ఉనికి కోసమే చేస్తున్నారు. క్యూసెక్కులు నీటి నియామకాలు మాకు తెలియవు అని ఆయన మాటలు వింటుంటే హాస్యాస్పదంగా ఉందన్నారు. నియోజకవర్గంలో మండలాలవారిగా నీటి పంపకాల ప్రక్రియ ఎలా జరపాలో మాకు తెలుసని మీలాంటి వారుచెబితే తెలుసుకోనే పరిస్థితిలో మేము లేమని రైతులను రెచ్చగొట్టి పబ్బం గడుపుకునే కార్యక్రమాలు మానుకోవాలన్నారు. గతంలో వైసీపీ పార్టీచేసిన తప్పులను ఇప్పటికీ ప్రజలు సరిదిద్దు కుంటున్నారు. ఇప్పటికైనా ప్రజలను రైతులను రెచ్చగొట్టే మాటలను మానుకోవాలన్నారు.

కొనసాగుతున్న ఇన్స్‌ఫైర్ బాలికల పోటీలు

అనంతపురం సిటీ, జనవరి 8 ప్రభాతవార్త

హోరా హోరీగా తలపడుతున్న బాలికలు

ఆర్డిటి క్రీడా మైదానం వేదికగా జరుగుతున్న ఇన్స్‌ఫైర్ బాలికల అండర్-17 ఫుట్ బాల్ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. గురువారం ఆర్డిటి స్పోర్ట్స్ అకాడమీ నాది ఫౌండేషన్ మధ్య జరిగిన మ్యాచ్‌లో స్పోర్ట్స్ అకాడమీ 20-0తో విజయం సాధించింది. అదే విధంగా మరో మ్యాచ్‌లో నర్మద వ్యాలీ, యువ ఫౌండేషన్ మ్యాచ్‌లో 6-0తో విజయం సాధించింది. మరో మ్యాచ్‌లో తాడం ఫౌండేషన్ కెఇఎంపి ఎఫ్‌సి జట్ల మధ్య పోటీలో తాడం ఫౌండేషన్ 2.0తో విజయం సాధించింది. 4వ వ్యాచ్‌లో ఫాల్కన్ గర్ల్స్ ఎంఎస్ఆర్ ఎఫ్‌సి జట్ల మధ్య జరిగిన పోటీలో ఎంఎస్ఆర్ ఎఫ్‌సి జట్టు 7-1 తేడాతో విజయం సాధించింది. ఆయా మ్యాచ్‌లలో ఆర్డిటి స్పోర్ట్స్ డైరెక్టర్ సాయికృష్ణ, మేనేజర్ వంశీకృష్ణలు పర్యవేక్షించారు.

కేజీబీవీలకు సీసీ కెమెరాలు సరఫరా

సిసి కెమెరాలను అమర్చుతున్న దృశ్యాలు

అనంతపురం న్యూటౌన్, జనవరి 8 ప్రభాతవార్త

జిల్లాలోని 32 కేజీబీవీలు, 16 టైప్ 4 కేజీబీవీలలో 9 సీసీ కెమెరాలను రాష్ట్ర సమగ్రశిక్ష కార్యాలయం ద్వారా సరఫరా చేశారు. ఇందులో 3 కిచెన్‌లో, డైనింగ్ హాల్‌ను కవర్ చేస్తూ ఒకటి, డార్మెట్రీస్‌ను కవర్ చేస్తూ 4 సీసీ కెమెరాలు, నాలుగు దిక్కుల అలాగే ఒక పిటి జెడ్ కెమెరా 360 డిగ్రీల కోణంలో టాప్‌లో బిగించనున్నట్లు సమగ్ర శిక్ష ఎపిసి టి.శైలజ తెలిపారు. వీటి పర్యవేక్షణ జిల్లా స్థాయిలో, రాష్ట్రస్థాయిలో ఉంటుందని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు.

ప్రభుత్వ కళాశాల విద్యార్థులు జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపిక

ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జనవరి 8 ప్రభాతవార్త

ప్రభుత్వ కళాశాల (ఆటోనమస్)లో రెండవ సంవత్సరం బీబీఏ విద్యార్థి పి.అజయ్ కుమార్, మూడవ సంవత్సరం బీ.కాం విద్యార్థిని పి.నందిని ఫిబ్రవరి 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు బెంగళూరులోని రేవా విశ్వవిద్యాలయంలో నిర్వహించబడనున్న జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపిక కావడం గర్వకారణం. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థుల మధ్య జాతీయ ఐక్యత, సాంస్కృతిక సమన్వయం, నాయకత్వ లక్షణాలు పెంపొందించడమే ఈ శిబిరం ముఖ్య ఉద్దేశ్యం. ఈ శిబిరానికి ఎంపిక కావడం వారి ఎన్ఎస్ఎస్ కార్యకలాపాల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనం. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.పద్మశ్రీ, వైస్ ప్రిన్సిపాల్ సహదేవుడు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు ఎం.విష్ణుప్రియ, డా. బ్రిందా, నాగభూషణ్, సుగప్ప, నాగార్జున, శ్రీనివాసులు, బాలాజీ నాయక్, వాణిజ్య విభాగాధిపతి వెంకటస్వామి, మేనేజ్‌మెంట్ విభాగాధిపతి శేఖర్, కళాశాల అధ్యాపకులు విద్యార్థులను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ జాతీయ స్థాయి శిబిరంలో పాల్గొని విద్యార్థులు కళాశాలకు, అనంతపురం జిల్లాకు మంచి పేరు తీసుకువస్తారని కళాశాల యాజమాన్యం ఆశాభావం వ్యక్తం చేసింది.

ఘనంగా జిల్లా స్థాయి పాల దిగుబడి పోటీలు

జిల్లాస్థాయి పాల దిగుబడి పోటీలను ప్రారంభిస్తున్న అధికారులు

అనంతపురం రూరల్, జనవరి 08 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వ హిస్తున్న అనంత పాల ధారఖీ కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి పాల దిగుబడి పోటీలు 2026 జనవరి 7 తేదీలలో ఆకుతోటపల్లి గ్రామంలో అత్యంత ఘనంగా, విజయవంతంగాకొనసాగుతున్నాయి. గురువారం ఉదయం 6 గంటల నుంచే సింగనమల, నార్పల, బుక్కరాయ సముద్రం, రాప్తాడు, అనంత పురం రూరల్ మండలాల నుంచి వచ్చిన 59 మంది పాడి రైతులు తమ ఉత్తమ మేలు జాతి పశువులతో అత్యంత ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ప్రేమ్ చంద్ తెలిపారు. ప్రత్యేకంగా సంకరజాతి ఆవుల విభాగంలో పోటీ తీవ్రంగా సాగుతోంది. ఈ విభాగంలో ఒక ఆవు 14.06 కిలోల పాలఉత్పత్తిని నమోదు చేసి అందరి దృష్టిని ఆకర్షించింది. గేదె జాతి విభాగంలో 14 గేదెలు పాల్గొనగా, ఒక గేదె ఒక్క పూటలోనే రికార్డు స్థాయిలో 12.30 కిలోల పాలను ఉత్పత్తి చేసి సంచలనం సృష్టించింది. దేశీయ ఆవు జాతి విభాగంలోఒక ఆవు 5.44 కిలోల పాల దిగుబడితో అత్యుత్తమ ప్రదర్శన చూపించింది. ఈపోటీలన్నీపూర్తిపారదర్శకతతో, శాస్త్రీయప్రమాణాలకు అనుగుణంగా అనుభవజ్ఞులైన పశువైద్యుల పర్యవేక్షణలో ఆరోగ్య పరీక్షలు, పాల కొలతలు నిర్వహించబడుతున్నాయని తెలిపారు. ఈ రోజు సాయంత్రం 6 గంటలకు మళ్లీ పాల ఉత్పత్తి నమోదు జరగనుండగా, ఉదయం సాయంత్రం పాల దిగుబడుల ఆధారంగా విజేత పాడి పశువులు ఎంపిక చేయబడతాయి, అత్యధిక పాల దిగుబడి సాధించినపొడి రైతులను జనవరి 9వ తేదీన బహుమతులు, ప్రశంసా పత్రాలతో సత్కరించనున్నారు. ఈ కార్యక్రమానికి ఉన్న ప్రాధాన్యతను దాటుతూ, నిన్నటి రోజు సాయంత్రం ఇంఛార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, ఆకుతోటపల్లి గ్రామానికి విచ్చేసి ఏర్పాట్లను కుణ్ణంగా పరిశీలించారు. అధికారులతోసమీక్షసమావేశం నిర్వహించి, అనంతపాలదార కార్యక్రమం లక్ష్యాలు, పాల దిగుబడి పోటీల నిర్వహణ తీరునువివరంగా తెలుసుకున్నారు. పాల దిగుబడిని పెంచే ఆధునిక పద్ధతులు, శాస్త్రీయ పశుపోషణ విధానాలు రైతులకు చేరవేయడం ఈకార్యక్రమం ప్రధాన లక్ష్య అన్నారు. పాడి రైతుల ఆదాయం పెరగడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న ఇలాంటి కార్యక్రమాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్నాయని అధికారులు స్పష్టం చేశారు. గతంలో మండపేటలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ఒక గిది రోజుకు 22 లీటర్ల పాల దిగుబడితో ప్రథమ స్థానంలో నిలిచిన రికార్డును, ఈసారి 24 లీటర్ల పాల ఉత్పత్తితో చెరిపివేసి అవకాశం ఉందని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారులు, పశువైద్యులు, సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేసి రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్నిఏర్పాట్లుసమర్థవంతంగా నిర్వహించడంపై పోటీల్లో పాల్గొన్న పాడి రైతులు సంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రశంసలు కురిపించారు.

వార్త నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎంపీడీఓ, వ్యవసాయ శాఖ అధికారి

అనంతపురం రూరల్, జనవరి 08 ప్రభాతవార్త

వార్త నూతన క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

అనంత రూరల్ మండల అభివృద్ధి అధికారి దివాకర్, వ్యవసాయ శాఖ అధికారి వెంకట్ కుమార్ వారి చాంబర్ లో గురువారం కార్యాలయ సిబ్బందితో కలిసి వార్త నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ వార్

ఇది రైతుపక్షపాతి ప్రభుత్వం..

- ఎమ్మెల్యే పరిటాల సునీత - రామగిరిలో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే - క్వింటాల్ రూ.8వేలతో కొనుగోలు చేస్తున్నామన్న సునీత - గిట్టుబాటు ధరలు లేకుండా రైతు నష్టపోకూడదన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమన్న సునీత

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

రామగిరి, జనవరి 8 ప్రభాతవార్త

రైతులకు ఏ కష్టం వచ్చినా ముఖ్యమంత్రి చంద్రబాబు అదుకుంటున్నారని.. ఇది రైతు పక్షపాతి ప్రభుత్వమని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండల కేంద్రంలో ఆమె కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలోమార్కెటింగ్ వ్యవసాయశాఖల అధికారులు, స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులుపాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..వేరుశెనగకు అంతర పంటగా, ప్రత్యామ్నాయ పంటగా జిల్లాలో కంది పెద్ద ఎత్తున సాగు చేశారన్నారు. అయితే ఈసారి మార్కెట్లో ధరలు తగ్గడం వలన ప్రభుత్వమే కొనుగోలు చేయాలని నిర్ణయించిందన్నారు. ఈ ఏడాది మండలంలో 8,044 ఎకరాలు కంది పంట సాగు చేయగా.. ఇప్పటి వరకు 298మంది రైతులు మాత్రమే రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. వీరందరి వద్ద నుంచి ఎకరాకు గరిష్టంగా నాలుగు క్వింటాళ్ల చొప్పున కొనుగోలు చేస్తున్నట్టు చెప్పారు. గత ఏడాది ధర రూ.7550 ఉండగా..ఇప్పుడు రూ.8044లతో కొనుగోలు చేస్తున్నట్టు తెలిపారు. మార్క్ ఫెడ్ ద్వారా కందిని సేకరిస్తున్నట్టు తెలిపారు. అధికారులు సూచించిన విధంగా కందిని రైతులు సిద్ధం చేసుకుని తీసుకురావాలన్నారు. నిబంధనల పేరుతో రైతులను ఎవరూ ఇబ్బంది పెట్టవద్దని సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతులు ఎక్కడా పంట నష్టపోకుండా చర్యలు తీసుకుంటోందన్నారు. ఇప్పటికే అనేక రకాల పంటలకు మద్దతు ధరతో కొనుగోలు చేసినట్టు ఎమ్మెల్యే సునీత చెప్పారు.

ప్రారంభమైన రైల్వే రోడ్డు నిర్మాణం

ఎన్నాళ్లకెన్నాళ్లకు మోక్షం

భూమి పూజ నిర్వహిస్తున్న దృశ్యం

హిందూపురం జనవరి 8 ప్రభాతవార్త

హిందూపురం పట్టణంలో అత్యంత రద్దీగా ఉన్న రైల్వే రోడ్డు విస్తరణ, రోడ్డు వేసే పనులు నంది సర్కిల్ వద్ద నుంచి ఎట్టకేలకు గురువారం ప్రారంభమయ్యాయి. మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, కమిషనర్ మల్లికార్జున ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలకృష్ణ కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర, వీరయ్య, బాలాజీ తదితరులు హాజరయ్యారు. ఎమ్మెల్యే బాలకృష్ణ మున్సిపాలిటీలో రోడ్లు డ్రైన్ల అభివృద్ధి కోసం ఇటీవల ప్రత్యేకంగా 92.50 కోట్ల రూపాయలు నిధులు తెచ్చిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా రైల్వే రోడ్డు 70 అడుగుల సిమెంట్ రోడ్డు వేసే పనులు చేపట్టారు. ఈ మార్గంలో నిత్యం సంచరించే వేలాదిమంది పట్టణ ప్రజల ట్రాఫిక్ కష్టాలు కొన్ని నెలల్లో తీరనున్నాయి. ప్రజల్లో హర్షం వ్యక్తం అవుతోంది. నాలుగున్నర ఏళ్ల కిందట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హిందూపురం మున్సిపాలిటీలో అధికారం చేపట్టగా చైర్పర్సన్ ఇంద్రజ రైల్వే రోడ్డు విస్తరణ పనుల ఫైల్ పై తొలి సంతకం చేశారు. తదుపరి 70 అడుగులు విస్తరించే ప్రక్రియలో భాగంగా రెండు వైపులా దుకాణ సముదాయాలను తొలగిస్తూ నిబంధనల మేరకు పరిహారాలని టిడిఆర్ చెక్ లు ఇస్తూ వచ్చారు. 90 శాతం విస్తరణ పనులు ఆమె హయాంలో జరిగాయి. బాలాజీ సర్కిల్ నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకు ఇంకా ఏడుగురు తమ భవనాలను తొలగించుకోకుండా రోడ్డు విస్తరణకు ఇప్పటికీ ఆటంకం గా ఉన్నారు. ఈ సమస్య కూడా పరిష్కరించి రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. మారిన రాజకీయ క్రమంలో హిందూపురం మున్సిపాలిటీలో చైర్మన్ పీఠం తెలుగుదేశం పార్టీ దక్కించుకోవడం.. అదే క్రమంలో నిధులు భారీగా తీసుకొచ్చి రోడ్డు పనులు ఇపుడు ప్రారంభించడంతో ఈ క్రెడిట్ తమకే దక్కుతుందని టిడిపి వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, పార్టీ సీనియర్ నాయకులు మంగేష్, రాష్ట్ర డైరెక్టర్ లు ఆనంద్, చంద్రమోహన్ యాదవ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థరెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షులు అంజనప్ప, జనసేన ఇన్చార్జి ఉమేష్, కౌన్సిలర్ దుర్గా మంజుల నవీన్, దుర్గా నాని, టీఎన్ఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులు యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ కెఎం హర్షతుల్లాకు ఘన సత్కారం

అనంతపురం మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ హర్షదుల్లాను సన్మానిస్తున్న కెఎం.షకిల్ షఫి, తదితర ముస్లిం పెద్దలు

అనంతపురం, జనవరి 8 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం వ్యవసాయ మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ కెఎం హర్షదుల్లాను గురువారం రాష్ట్ర ముతవల్లి సంఘం అధ్యక్షులు కెఎం.షకిల్ షఫి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కెఎం.షకిల్ షఫితోపాటు టిడిపి జిల్లా కార్యాలయ కార్యదర్శి తాజుద్దీన్, కె.ఎం.డి.జునైద్‌తోపాటు అనంతపురంలోని అనేక మంది ముతవల్లిలు, ఇమాంలు, మౌజాంలు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు. అనంతపురం మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్‌గా కెఎం హర్షదుల్లాను నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు, మంత్రి నారాలోకేష్‌కు, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కు మార్కెట్‌యార్డు చైర్మన్‌బల్లా పల్లవికి కెఎం షకిల్ షఫి, తాజుద్దీన్, కెఎండి జునైద్ తదితరులు కృతజ్ఞతలు తెలియజేశారు.

దీర్ఘకాలిక సమస్యకు శాశ్వత పరిష్కారం

- ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, జనవరి 8 ప్రభాతవార్త

గత కొని సంవత్సరాల నుండి గాంధీకట్ట పరిసర ప్రజలను పట్టి పీడిస్తున్న డైనేజి సమస్యకు ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి శాశ్వత పరిష్కారం చూపేందుకు సిసి రోడ్డు నిర్మాణాన్ని చెపట్టారు. ఇందులో భాగంగా తాడిపత్రి పట్టణంలోని పాతకోటలో జరుగుతున్న డ్రైనేజీ మరియు రోడ్డు పనులను గురువారం ఆయన పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ డ్రైనేజీ మరియు రోడ్డు నిర్మాణం పూర్తయితే గాంధీ కట్ట నుండి నంద్యాల రోడ్డు వరకు ప్రయాణీకులకు రాకపోకలు సులభతరం కానున్నాయి.

తారు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

పుట్లూరు, జనవరి 8 ప్రభాతవార్త

పుట్లూరు మండలం నారాయణరెడ్డిపల్లి గ్రామం నుండి బాలాపురం గ్రామం వరకు దాదాపు 49 లక్షల రూపాయలతో తారు రోడ్డు ఏర్పాటుకు శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ గురువారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం 5 ఏళ్లలో రోడ్ల లోని గుంతలు పూడ్చలేని, చేతగాని పరిపాలన సాగించిందన్నారు. శింగనమల నియోజకవర్గంలో ఇప్పటివరకు ఆర్ఆండ్‌బి రోడ్డు మరమ్మతుల మరియు కొత్త రోడ్ల కొరకు 17 కోట్లు మంజూరు చేశామని అలాగే పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి 13.10 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. అలాగే నాగరికతకు చిహ్నాలైన రహదారుల విస్తరణకు, అభివృద్ధికి పెద్దపీట వేశామన్నారు. అధికారంలోకి రాగానే పల్లెపండుగా కింద పెద్దఎత్తున గ్రామాల్లో రోడ్లు ఏర్పాటు చేసి, మళ్ళీ పల్లెపండుగ 2.0 కింద వేల కిలోమీటర్ల రోడ్లు అభివృద్ధికి బాట వేసిందన్నారు. గ్రామాల అభివృద్ధి కేవలం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

హోం మినిస్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

క్యాలెండర్, డైరీని ఆవిష్కరిస్తున్న హోం మినిస్టర్ అనిత

అనంతపురం, జనవరి 8 ప్రభాతవార్త బ్యూరో

2026 నూతన సంవత్సరం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక శాఖ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.చంద్రశేఖర్, రాష్ట్ర హోం మినిస్టర్ అనిత వంగలపూడిని, అగ్నిమాపక శాఖ రమణని కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, నూతన సంవత్సర డైరీని ఆవిష్కరింప చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వారు, అగ్నిమాపక సిబ్బంది యొక్క పలు సంక్షేమ విషయాలు అగ్నిమాపక శాఖలో రిక్రూట్‌మెంట్ చేయాలని, కోటా కల్పించాలని, ఎగ్జిక్యూటివ్ కోటా కల్పించాలని, సరెండర్ లీవ్ మంజూరు, తదితర అంశాల గురించి హోమ్ మినిస్టర్‌కి నివేదించగా వీలైనంత త్వరలో వాటిని అమలు అయ్యే విధంగా చూస్తామని హామీ ఇచారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శిలు చంద్రశేఖర్, మనోహర్, సిబ్బంది పాల్గొన్నారు.

రైతు భూమి హక్కుల భద్రత కూటమి ప్రభుత్వానిదే బాధ్యత

- మీ భూమి మీ చేతుల్లో భద్రంగా ఉండాలనే ప్రభుత్వ లక్ష్యం - కొత్తచెరువు మండలం ఎర్రబల్లి పంచాయతీలో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో ఆర్డీవో సువర్ణ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్న ఆర్డిఓ సువర్ణ, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెదేపా నాయకులు

కొత్త చెరువు, జనవరి 8 ప్రభాతవార్త

రైతుల భూమికి పూర్తిహక్కులు కల్పించి వాటికి భద్రత కల్పించేందుకే ప్రభుత్వం రీ సర్వే నిర్వహించి పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేస్తోందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి తెలిపారు. కొత్తచెరువు మండలం ఎర్రబెల్లి పంచాయతీలోని పకీరప్ప పల్లి లో రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో గురువారం పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ అధ్యక్షతన ఏర్పాటుచేసిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలు గా పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి విచ్చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రెవిన్యూ రికార్డుల్లో జరిగిన తప్పిదాల వల్ల రైతులకు సంబంధించిన భూముల రికార్డులు సక్రమంగా లేకపోవడం వల్ల రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. అంతేగాకుండా జగన్ ప్రభుత్వంలో ల్యాండ్ టైటిల్ యాక్ట్ తీసుకువచ్చి రైతులను మరింత ప్రమాదంలోకి తీసుకుపోయే విధంగా జీవో తీసుకొచ్చారన్నారు. ఎన్నికలకు ముందు ఈ జీవోను రద్దు చేస్తామని ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే రెండవ సంతకం తోనే వాటిని రద్దు చేశారని గుర్తు చేశారు. భూ సమస్యలు ఉండకూడదనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం గ్రామాల్లో రీ సర్వే నిర్వహించి రైతులకు సంబంధించిన అన్ని హక్కులు కల్పిస్తూ ప్రభుత్వ రాజముద్ర కలిగిన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్న తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన 18 నెలలు లోపే సూపర్ సిక్స్ పథకాల తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ తదితర సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగింది ,,పుట్టపర్తి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ దాదాపు రూ.4 కోట్లు నిధులు మంజూరు చేశారని గుర్తు చేస్తూ మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ భగవాన్ సత్యబా సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా దేశ విదేశాల నుంచి ఎంతోమంది ప్రముఖులు ,వీఐపీలు, వివిఐపీలు మన పుట్టపర్తి ప్రాంతానికి రావడం జరిగిందని దీంతో ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పామనీ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా వెల్లడించారు. ప్రజల మద్దతుతో పుట్టపర్తి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోని ఉత్తమ నియోజకవర్గంగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. చేసుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వం అందించే సంక్షేమ అభివృద్ధి పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి 1లక్ష రూపాయల నుంచి 1లక్ష 30 వేల వరకు ఏడాదికి ఆ కుటుంబానికి లబ్ధి చేకూరుతోందని పేర్కొన్నారు. పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ మాట్లాడుతూ మనభూమి మన భద్రత కార్యక్రమంతో రైతులకు సంబంధించిన భూములకు పూర్తి హక్కులు కల్పిస్తామని తెలిపారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తక్షణం వాటి పరిష్కారానికి రెవెన్యూ యంత్రాంగం పూర్తిస్థాయిలో ప్రజల వద్దకు వచ్చి పనిచేస్తుందని తెలిపారు. భూమి సమస్యలు ఉన్న రైతులు మా దృష్టికి తీసుకొస్తే వాటిని అక్కడికక్కడే పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. అనంతరం 157 మంది రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు కాగా వీటిలో పలువురు రైతులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆర్డీవో సువర్ణ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తచెరువు మండల తహసిల్దార్ రామాంజనేయులు, మండల టిడిపి కన్వీనర్ వడ్డెర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ వలిపి శ్రీనివాసులు జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు సాలక్క గారి శ్రీనివాసులు ,జిల్లా టీడీపీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ,సర్పంచ్ కేశప్ప, టీడీపీ యువ నేత హర్ష ,డీలర్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే అభివృద్ధి

బ్రిగేడియర్ ఆర్మీ అధికారి

ఘనంగా వివేకానంద మిలీనియం వేడుకలు

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం

విద్యార్థుల అద్భుత విన్యాసాలు

హిందూపురం జనవరి 8 ప్రభాతవార్త

విద్యతోనే వ్యక్తి, సమాజం, దేశాభివృద్ధి సాధ్యమని ఆర్మీ అధికారి సేవా మెడల్ బ్రిగేడియర్ రాజేష్ భాస్కర్ పేర్కొన్నారు. హిందూపురం పట్టణంలో వివేకనంద మిలీనియం పాఠశాల 9 వ వార్షికోత్సవ వేడుకలు సమన్వ యోత్సవ్ (ఆపరేషన్ సింధూర్) కార్యక్రమం ఘనంగా జరిగింది. పాఠశాల కరెస్పాండెంట్ బైసాని రాంప్రసాద్ అధ్యక్షతన గురువారం సాయంత్రం జరిగిన వేడుకలకు ముఖ్య అతిథులుగా బ్రిగేడియర్ రాజేష్ భాస్కర్ (ఆర్మీ అధికారి), హిందూపురం డిఎస్పి కె.వి మహేష్ లకు ఎన్ సి సి విద్యార్థులు బ్యాండ్ మేళాలతో కవత్ చేస్తూ స్వాగతం పలికారు. తొలుత విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రుల, పాఠశాల, పాఠశాల సిబ్బంది సమక్షంలో జ్యోతి ప్రజ్వల గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ రకాల విన్యాసాలు అలరింప చేశాయి. అనంతరం ఆర్మీ అధికారి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో విద్య ఎంతో విలువతో కూడుకున్నదని దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించి వారి అభివృద్ధి కోసం పాటుపడాలని పేర్కొన్నారు. అంతేకాకుండా విద్యాభివృద్ధితోనే సమాజ అభివృద్ధి చెందుతుందని తద్వారా దేశ అభివృద్ధి చెందడానికి అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేట్ పాఠశాలలో కూడా మంచి క్రమశిక్షణ గల విద్యా బోధన, సమాజ సేవ పట్ల అవగాహన, వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాల్లో చైతన్య పరచడం జరుగుతుందన్నారు. ప్రతి విద్యార్థి మెరుగైన విద్యా బోధన అనంతరం సైనిక దళాలలో చేరి భారతదేశ సంరక్షణ కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. డి.ఎస్.పి. మహేష్ మాట్లాడుతూ చదువు అనేది మన కోసం కాకుండా అందరి కోసం కూడా పనిచేస్తుందన్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు శ్రద్ధగా విని వాటిని బాగా చదివి పరీక్ష ఫలితాల్లో మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరారు. వివేకానంద పాఠశాల దిన దిన అభివృద్ధి చెందుతూ మరింత ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా దేశ సేవ కోసం ఆర్మీలో చేరి విధి నిర్వహణలో ఉగ్రవాదుల దాడిలోఅసువులు బాసిన సైనికుడు మురళి నాయక్ తల్లిదండ్రులను అభినందిస్తూ వారికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గంగప్ప, హెడ్మాస్టర్ హరీష్ బాబు, డైరెక్టర్ ఐశ్వర్య, పూలకుంట సర్పంచ్ మంజునాథ్, ద్వారకనాథ్ వినయ్, విద్యార్థిని, విద్యార్థులు తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

వీధికొక్కటి చొప్పున వెలసిన మద్యం బెల్టు షాపులు కనబడవా..?!

-ఎక్సైజ్ సీఐను ప్రశ్నించిన ఎంపీపీ ఎం.నరసింహులు, వైస్ ఎంపీపీ ఈడిగ ప్రసాద్

-వీధుల్లో మహిళలు నిర్భయంగా తిరగలేకపోతున్నారని సమావేశం దృష్టికి పలు ఘటనలు

-నియంత్రణకు కేసులు పెట్టి రిమాండ్‌కు పంపుతున్నామన్న ఎక్సైజ్ సీఐ ఆర్.రవిచంద్ర

-ఉరవకొండ మండల సర్వసభ్య సమావేశంలో ఏకరవు పెట్టిన వివిధ సమస్యలు

ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఆర్.రవిచంద్రను ప్రశ్నిస్తున్న వైస్ ఎంపీపీ ఈడిగ ప్రసాద్

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ ఎం.నరసింహులు

ఉరవకొండ, జనవరి 8 ప్రభాతవార్త

పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో వీధికొక్కటి చొప్పున వెలసిన మద్యం బెల్టుషాపులు ఎక్సైజ్ అధికారులకు ఎందుకు కనబడటంలేదని ఎంపీపీ ఎం.నరసింహులు, వైస్ ఎంపీపీ ఈడిగ ప్రసాద్ ప్రశ్నించారు. మద్యం బెల్టు షాపుల కారణంగా మహిళలు వీధుల్లో నిర్భయంగా తిరగలేకపోతున్నారని మండలంలో వందకు పైగానే బెల్టు షాపులు ఉంటాయని మహిళల పట్ల మందుబాబులు అసభ్యకరంగా వ్యవహరించిన పలు సంఘటనలను వివరించారు. పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ ఎం.నరసింహులు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరుగగా ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్, తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా, వైస్ ఎంపీపీ ఈడిగ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. సభ ప్రారంభంలో ఎక్సైజ్ అధికారులు రాకపోవడంతో ఎంపీడీవో ఎక్సైజ్ అధికారులకు ఫోన్ చేయగా ఎక్సైజ్ సీఐ ఆర్.రవిచంద్ర హాజరయ్యారు. మద్యం బెల్టు షాపులు విచ్చలవిడిగా నడుస్తున్నా ఎందుకు పట్టించుకోవడంలేదని మద్యం తాగి కొందరు మహిళలపట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. మద్యం బెల్టు షాపుల నిర్వాహకులపై కేసులు పెట్టి ఎందుకు వాటిని నియంత్రించడంలేదని ప్రశ్నించారు. జాతీయ రహదారికి పక్కన, కళ్యాణ మండపాలకు ఎదురుగా బెల్టు షాపులు ఉండటంచేత మద్యంతాగి వాహనాలు నడిపి అనేక మంది ప్రమాదాలకు గురవుతున్నారని వాపోయారు. దీంతో ఎక్సైజ్ సీఐ ఆర్.రవిచంద్ర మాట్లాడుతూ గత ఏడాది మద్యం బెల్టు షాపుల నిర్వాహకులకు 63 కేసులు పెట్టి రిమాండ్‌కు కూడా పంపామని తెలిపారు. పబ్లిక్‌లో మద్యపాన సేవలం లేకుండా చూడటానికే మద్యందుకాణాలకు పర్మిట్‌గదులను మంజూరు చేయడం జరిగిందన్నారు. నాటుసారా నివారణకు నదోవయం కార్యక్రమం నిర్వహించి లత్తవరం తండా,షేక్షానుపల్లితండా, రాకెట్లతండాను సాటు సారారహిత గ్రామాలుగా ప్రకటించడం జరిగిందన్నారు. నాటుసారా తయారీ దారులకు రుణాలు ఇప్పించి వారికి ప్రతా య్మాయ ఉపాధి కల్పనకు చర్యలు తీసుకొంటున్నామని వివరించారు. ఎంపీటీసీ జి.వన్నూరుసాబ్ మాట్లాడుతూ ఉరవకొండలో ప్రధాన రోడ్డుకు ఇరుప్రక్కల పార్కింగ్ టైల్స్ వేయాలని, అంగన్‌వాడీ కేంద్రాలవద్ద పిల్లలు ఆడుకోవడానికి ఉయ్యాలలు, జారుడు బండ్లు, జంపింగ్ గ్రిల్‌ఏర్పాటు చేయాలని, ప్లాస్టిక్ వాడకం నిషేదాన్ని పకడ్బందీగా అమలుచేయాలని, పట్టణంలోని ఇందిరానగర్ నుండి ఈశ్వరమ్మ గుడి వరకు పెద్దకాలువను ఏర్పాటు చేయాలని కోరారు. ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్ మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి సంక్రాంతికి స్వచ్ఛమైన గ్రామాలను తయారు చేస్తున్నామన్నారు. త్వరలోనే స్వచ్ఛరథం ఏర్పాటు కాబోతోందని ప్రజలు చెత్తా చెదారాన్ని అందులోవేసి ప్రతిఫలంగా నిత్యవసర వస్తువులను పొందవచ్చన్నారు.

ఐసీడీఎస్ సీడీపీవో డా॥బి.ఎన్.శ్రీదేవి మాట్లాడుతూ బాల్య వివాహాల రహిత అనంత కోసం బాల్ వివాహ్ ముక్త్ భారత్ 100 రోజుల క్యాంపెయిన్ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని వివరించారు. ఎంఈవో-2పి.రమాదేవి 10వతరగతిలో విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించడానికి 100 రోజుల ప్రణాళికను అమలు చేస్తున్నామని మండల స్థాయి అధికారులు ఒక్కో పాఠశాలను దత్తత తీసుకొని ప్రణాళిక అమలుపై క్షేత్ర పరిశీలన చేసి తగిన సూచనలు చేయవచ్చన్నారు. ఏవో బి.రామకృష్ణుడు మాట్లాడుతూ కందుల కోనగోలు కేంద్రం ప్రారంభమైందని ఆర్ఎస్‌కేల్లో రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులనుండి మార్క్‌ఫెడ్, నాఫెడ్ అధికారులు మద్దతు ధర 8,000 రూపాయలతో కందులను కొనగోలుచేస్తారన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ఏఈ ఐజయ్య మాట్లాడుతూ నీటి వృథాను అరికట్టడానికి చర్యలు చేపట్టామన్నారు. రాకెట్ల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్‌నాయక్ మాట్లాడుతూ క్యాన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తించడానికి ఉచిత స్క్రీనింగ్ జరుగుతోందని వివరించారు. విద్యుత్‌శాఖ ఏఈ మాట్లాడుతూ సూర్య ఘర్ పథకం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

ప్రయాణికుల సౌకర్యాలపై దృష్టి..

గుంతకల్ రైల్వే మేనేజర్ చంద్రశేఖర్ గుప్తా

గుంతకల్ రైల్వే జనవరి 08 ప్రభాత వార్త

గుంతకల్ రైల్వే డివిజన్లోని గుంతకల్ నుండి బళ్లారి సెక్షన్‌లోని పలు స్టేషన్లను గుంతకల్ డివిజన్ మేజర్ చంద్రశేఖర్ గుప్తా తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీ భాగంగా వీరాపూర్, హగిరి రైల్వే స్టేషన్లను మరియు బ్రిడ్జి నెం. 632 మరియు లెవల్ క్రాసింగ్ గేట్ నెం.118లను రైల్వే బ్రిడ్జ్ లను పరిశీలించారు. భద్రతా అంశాలు, నిర్వహణ ప్రమాణాలు మరియు ప్రయాణికుల సౌకర్యాలను సమీక్షించారు. ఆపరేషన్ సామర్థ్యాన్ని మెరుగుపరచడం మరియు భద్రతను నిర్ధారించేందుకు సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు జారీ చేశారు. ఈ తనిఖీ అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్ సుధాకర్,మరియు సీనియర్ డిఎస్టి చంద్రశేఖర్, సంబంధిత శాఖాధికారులతో కలిసి పనులను సమీక్షించారు.

రైల్వే స్టేషన్ ను పరిశీలించిన డిఆర్ఎం గుప్తా

అహుడాపై అధికారులతో ఇంఛార్జి జిల్లా కలెక్టర్, వైస్ చైర్మన్ సమీక్షి

అహుడ అధికారుల సమీక్షలో మాట్లాడుతున్న ఇన్చార్జి కలెక్టర్ శివ నారాయణ శర్మ

అనంతపురం, జనవరి 08 : ప్రభాతవార్త

నగరంలోని అహుడాకార్యాలయంలో అహుడచైర్మన్ టీసి వరుణ్,ఇంఛార్జి జిల్లా కలెక్టర్, అహుడ వైస్ చైర్మన్ శివ నారాయణ శర్మలు గురువారం అహుడపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ లను నిర్దేశిత సమయం పెట్టుకుని